

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శనివారం 16 నవంబర్ 2024 పేజీలు 11


# డబుల్ గోల్డ్ స్కీమ్ పేరుతో

# భారీ మోసం

- 3600 మందిని మోసగించి రూ.300 కోట్లను కొట్టేసిన నిందితుడు పవన్ కుమార్,అతని అనుచరులు
- నిందితులను అరెస్ట్ చేసిన సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సులభంగా డబ్బులు సంపాదించడం కోసం జనాలను భారీగా మోసం చేసిన నింది తులను సైబరాబాద్ ఈఓడబ్ల్యు పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఘటన హైదరాబాద్ సైబరా బాద్ పరిధిలో జరిగి ంది.ఘటనకు సంబది ంచిన వివరాలను ఈఓడబ్ల్యు డీసీపీ కె.ప్రసాద్ తెలిపారు. బై బ్యాక్ పాలసీ స్కీమ్, డబుల్ గోల్డ్ స్కీమ్ పేరుతో అమా యకుల నుంచి డిపాజిట్లు వసూలు చేసి,వారికి ఇచ్చిన హామీ మేరకు వడ్డీ చెల్లించకుండా ప్రజల నుంచి భారీ మొ త్తంలో వసూలు చేసిన ఎనిమిది మంది నిందితులను మిగతా 2లో

## వరద, డ్రైనేజీ పరిష్కారానికి ప్రణాళిక

- ట్రంక్ లైన్ నిర్మాణంలో నష్టపోయే రైతులకు తగు నష్ట పరిహారం
- రైతులు, అధికారుల సమావేశంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు కాలనీల డ్రైనేజీ అవుట్ లెట్ కోసం సాహెబ్‌నగర్ గ్రామ రైతులతో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తన కార్యాలయంలో మూడు రోజుల క్రితం సమావేశం ఏర్పాటు చేశారు. అందులో భాగంగా కొందరు రైతులు తగు నష్టపరిహారం ఇవ్వాలని కోరిన నేపద్యంలో శుక్రవారం ఎల్బీనగర్ జోన్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్, టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్యామ్సన్‌లను తన కార్యాలయానికి పిలిపించి వారికి ఉన్న అనుమానాలు నివృత్తి చేశారు. ఈ సందర్బంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాంప్లెక్స్ నుండి వచ్చే వరద నీటిని కాప్రాయ్ చెరువు లోకి రాకుండా గుర్రంగూడ ఫారెస్ట్ నుండి విపశ్యన ధ్యాన కేంద్రం మీదుగా దిగువన ఉన్న శ్రీ గాయత్రినగర్, పాపిరెడ్డి కాలనీ, క్రిస్టల్ విల్లాస్ మీదుగా తీసుకెళ్లి మునగనూర్ మీదుగా అంబర్‌పేట్ వివారులో కలిపి బిఎన్‌రెడ్డినగర్ శివారు 21 కాలనీలలో నెలకొన్న వరద మరియు డ్రైనేజీ సమస్య తీర్చడానికి ఒక ప్రణాళిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఇట్టి ట్రంక్ లైన్ పనులు క్రిస్టల్ విల్లాస్ ఎదురుగా ఉన్న రైతుల పొలాల వరకు వచ్చి ట్రంక్ లైన్ పనులు ఆగిపోవడం జరిగింది. కావున అట్టి రైతులకు మిగతా 2లో

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

### ఆలయాలలో ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కార్తీక పౌర్ణమిని శుక్రవారం హిందువులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరువుకున్నారు.కార్తీక మాసం అంటేనే దీపారాధనకు ప్రాముఖ్యత ఉంటుంది. హిందువుల ముఖ్యమైన పండుగల్లో ఒకటైన కార్తీక పౌర్ణమిని దీపాల పండుగ అని కూడా భావిస్తారు. కార్తీక మాసంలో పౌర్ణమి చాలా పవిత్రమైన రోజు కావడంతో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు భక్తులు పండ్లు, వత్తులు, ఉసిరి కాయలు, ఆవు నెయ్యి, విప్పనూనె తదితర పూజాసామాగ్రి కొనుగోలు చేశారు.సాయంత్రం కాగానే మహిళలు తమ ఇంటి చుట్టూ దీపాలు వెలిగించారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించడం వలన జీవితంలో కలిగే అడ్డంకు లు తొలగి, ఎల్లప్పుడూ తాము ఎంతో సంతోషంగా ఉంటామని భక్తుల అపార నమ్మకం. ఈ సందర్భంగా యువత వుర వీధుల్లో పెద్ద ఎత్తున మిగతా 2లో

## ఎమ్మెల్యే ముందే మహిళలపై

# బిఆర్ఎస్ నాయకుల దాడి సిగ్గు చేటు

### ప్రజల అభిప్రాయాలను గౌరవించరా ? ప్రశ్నిస్తే ప్రజలపై దాడులేంది..?



ఆల్వాల్, మేజర్ న్యూస్.: ఆల్వాల్ సర్కిల్ మచ్చబొల్లారం డివిజన్ కౌకూ రు, భరత్ నగర్ మెయిన్ రోడ్డు 18 అడుగుల వెడల్పుతో రోడ్డును 65లక్షల వ్యయంతో నిర్మించే పనుల శంకుస్థాప నకు మల్కాజ్‌గిరి నియోజకవర్గం శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకు లతో వచ్చిన క్రమంలో స్థానిక ప్రజలకు బిఆర్ఎస్ నాయకులకు మధ్య ఘర్షణ చోటు చేసుకున్నది. రోడ్డును 18 అడుగుల వెడల్పుతో కాకుండా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని 30 అడుగుల వెడల్పుతో నిర్మించాలని స్థానిక మహి ళలు ఎమ్మెల్యేను కోరగా అభివృద్ధి పనులకు అడ్డం తగులు తున్నారని కొందరు బిఆర్ఎస్ నాయకులు మహిళలు అనికూడా చూడకుండా వారిపై చేతులు వేసి నెట్టివేస్తూ దాడి చేశారని మహిళలు ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ముందే జరుగుతున్నా వారికి సర్ది చెప్పక పోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. సమస్యలను ఎమ్మెల్యేకు చెప్పుకోవాడానికి వస్తే, ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులా అంటూ ఆక్రోశం వెళ్ళగక్కారు. మిగతా 2లో

# శ్రీ కృష్ణా డయాబెటిస్ సెంటర్‌లో షుగర్ వ్యాధిపై అవగాహన సదస్సు

- నిత్య వ్యాయామం, పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం
- డయాబెటిస్ వైద్య నిపుణులు డాక్టర్ నాగేందర్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ప్రతి రోజు వ్యాయామం చేయడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ప్రముఖ వైద్య నిపుణులు, శ్రీ కృష్ణా డయాబెటిస్ అండ్ ఎండో క్రైన్ సెంటర్ యం.డి డాక్టర్ నాగేందర్ తెలిపారు. ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం వనస్థలిపురంలోని ఆసుపత్రిలో డయాబెటిస్‌పై ఉచిత అవగాహన కార్యక్రమంతో పాటు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14 ప్రపంచ మధు మేహ దినోత్సవవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, వారంలో కనీసం ఐదు రోజులైన ప్రతి రోజు 30 నిముషాలు వాకింగ్ చేయాలని సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, చెక్క, నూనె పదార్ధాలు తక్కువగా తీసుకోవాలని, మధ్యపానం, దూమపానానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. బరువును నియంత్రణలో ఉంచుకోవాలని తెలిపారు. నిత్య వ్యాయామంతో పాటు పౌష్టికాహారం తీసుకోవడంద్వారా పరిపూర్ణమైన




ఆరోగ్యాన్ని అందుకోవచ్చని డాక్టర్ నాగేందర్‌రెడ్డి తెలిపారు. ఈ అవగాహన సదస్సులో డా. హారికరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృాషి చేస్తున్నామని, స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజా సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృాద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## ఎమ్మెల్యే ముందే మహిళలపై

# బిఆర్ఎస్ నాయకుల దాడి సిగ్గు చేటు



**మొదటి పేజీ తరువాయి :** సమస్యను సద్దుమనిగేలా చూడవలసిన మర్రి రాజ శేఖర్ రెడ్డి మొఖం చాటేసి అక్కడనుండి వెళ్లిపోవడం ఎంత వరకు సబబు అన్నారు. ఓ మహిళ మీ ముందు ఆడవారిపై దాడి చేస్తున్నా మీరు పట్టించుకోరా? అని అడగగా మీరు పోలీసులకు చెప్పాలి నాకు కాదు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళలపై బిఆర్ఎస్ నాయకుల దాడి చెయ్యడాన్ని వీడియో తీస్తున్న వారిపై బూతులు తిడుతూ సెల్ ఫోన్‌ను లాక్కునేందుకు యత్నించడమే కాక దాడి చేశారని వాపోయారు. వారు చేసిన దాడిపై ఆగ్రహంతో ప్రజలు ఆందోళనకు దిగడంతో దాడిని ఖండించవలసిన ఎమ్మెల్యే అక్కడినుండి వెళ్లిపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందని స్థానిక ప్రజలు అంటున్నారు.గతంలో కౌకూరు, భరత్ నగర్‌పై కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ వివరణ. ఒకసారి గతంలో ఈ రోడ్డు విషయంలో ఏమి జరిగింది అన్న విషయాలు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌ను అడుగగా, 2006లో కౌకూరు డివిజన్‌కు కేటాయించింది మొదలు ప్రత్యేక శ్రద్ధతో అనేక అభివృద్ధి కాసర్యక్రమాలను చేపట్టడం జరిగిందని , అప్పటికి అనేక సమస్యలకు నిలయమైన కౌకూరులో కనీసం త్రాగటానికి మంచినీరు సైతం లేక, ప్రజా జీవనానికి అవసరమైన మౌలిక వసతులు విద్యుత్తు, రోడ్లు, మురుగు నీటి కాలువలు, మంచినీటి సరఫరా, విధిదీపాల వంటి వసతులు లేవన్నారు. 2019లో మల్కాజ్‌గిరి శాసన సభ్యులుగా మైనంపల్లి హన్మంత రావు విజయం సాధించిన తర్వాత సహాయ సహాకారాలతో కౌకూరు అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నది నిర్వివాదాంశం అన్నారు. ముందుగా త్రాగునీరు, రోడ్లపై దృష్టి సారించడం జరిగిందన్నారు. కౌకూరు, భరత్ నగర్, దర్గా, బర్గాపేట ప్రాంతాల్లో నీటి సమస్యను తీర్చేందుకు ప్రతి రోజు 25 ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చెయ్యడం జరిగిందని, ఎమ్మెల్యే మైనం పల్లి తమ స్వంత నిధులతో సమస్యను కొంత మేరకు తీర్చగలిగారన్నారు. సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు అప్పటికే జలమండలి బోర్డు ద్వారా నిర్మించబడ్డ ఓవర్ హెడ్ ట్యాంక్‌కు నీటిని సర ఫరా చేసి నీరందించాలని పైకి నీటిని పంపి ట్యాంక్ ద్వారా నీటిని ప్రజలకు అందించాలనే దృా ఎడ నిశ్చయం తో గ్రౌండ్ లెవల్ వాటర్ స్టోరేజ్ నిర్మించి పైప్ లైన్ల ద్వారా ఓవర్ ట్యాంకును నింపాలన్న సాధ్యం కాదని తెలిసి నేరుగా పైప్ లైన్ ద్వారానే నీటిని అందించాలని పైప్ లైన్లను వేయించారని, ఆ పైప్ లైన్‌ను కలిపే జంక్షన్ దగ్గర కనెక్షన్ ఇవ్వకుండా మిగిలి పోయిందని, దానికి ప్రస్తుత ఎమ్మెల్యే కనెక్షన్ ఇప్పించి నీటిని సరఫరా చేస్తానని చెప్పడం చెప్పుకోదగ్గ విషయం ఏమి కాదని తెలిపారు. రాజీవ గృహ కల్పతో పాటు పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా కూడా సరిగా లేదని, రెండూ, మూడు ట్రాన్స్‌ఫార్మర్స్ మాత్రమే ఉండేవన్నారు. మైనం పల్లి సహాయ సహాకారాలతో 11, కె. వి. విద్యుత్ లైన్ ఏర్పాటు చేయించి నాన్యమైన విద్యుత్తు అందించామన్నారు. మరెన్నో సి.సి. రోడ్ల, నిర్మాణం, భరత్ నగర్ లో ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరందించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఘనత మాదేనని వివరించారు.రాజీవ్ గృహ కల్పలో బ్లాక్‌లల్లో నివసించే వారు క్రిందకి వచ్చి నీటిని తీసుకోవాలని సూచించామని కారణం, బిల్డింగ్ పైన ఉన్న ట్యాంకుల్లోకి నీటిని నింపాలంటే, ట్యాంకులు శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ ప్రయత్నం మానుకోవడం జరిగిందన్నారు. కౌకూరు, భరత్ నగర్ రోడ్డు భరత్ నగర్ వెలుపల నూతన కాలనీ లు వెలుస్తుండటంతో విశాలమైన రోడ్డు ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలో మైనం పల్లి హన్మాంతారావు 5.5. మీటర్స్ (18 అడుగులు ) తో ఇదే రోడ్డును మంజూరి చేయించగా స్థానికులు 9 మీటర్‌ల (30అడుగులు ) వెడల్పు రోడ్డు నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. సమస్యలకు నిలయమైన కౌకూరు భరత్ నగర్ ప్రాంతంలో చాలా వరకు సమస్యలను మా హయాంలోనే పరిష్కరించామన్నారు. ప్రస్తుతం రోడ్డు వెడల్పు విషయంలో స్థానికుల విజ్ఞప్తి మేరకు సమస్యను పరిష్కరించవలసిన సమయంలో వారిపై దాడి చెయ్యడం, అది ఎమ్మెల్యే సమక్షంలో జరిగిన స్పందించక పోవడం బాధాకరమైన విషయం. మహిళలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# నేడు రామోజీ రావు సంస్మరణ సభ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలుగు జర్నలిజం కీర్తి శిఖరం రామోజీ రావు సంస్మ రణ సభ నిర్వహించబడునని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాల రావు తెలియజేశారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యాన శనివారం సాయ ంత్రం ఐదు గంటలకు కూకట్ పల్లిలోని వెల్ఫేర్ అసోసియేషన్ (క్లబ్ హౌస్) వివేకా నంద నగర్ లో నిర్వహించ బడును.తెలుగు పత్రికా రంగంలో విశేష సేవలు అం దించిన రామోజీ రావు జయంతి సందర్భంగా నిర్వహించే సంస్మరణ సభ కార్యక్ర మానికి వివిధ రంగాలలోని ప్రముఖులు హరవుతారు. విజ్ఞులు, మేధావులు హాజరు కావాలని ఆయన కోరారు. మిగిలిన వివరాలకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్ (9391618181) ను సంప్రదించాలని కోరారు.

## వరద, డ్రైనేజీ పరిష్కారానికి ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి :** తగు నష్టపరిహారం ఏ విధంగా ఇస్తే బాటుంటుందని అధికారులను అడిగి రైతులకు వివరించారు. కాలువ నిర్మాణం కోసం రైతులకు ప్రభుత్వం నుంచి తగు నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుందని ఈ సందర్భ ంగా అధికారులు రైతులకు వివరించారు. ఈ విషయంలో ఏ ఒక్కరైతు నష్టపో కుండా తగు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నుంచి తగు నష్ట పరిహా రం ఇప్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు సహకరిస్తే త్వర లోనే ఈ ట్రంక్ లైన్ సమస్య ఒక కొలిక్కి వస్తుందని రైతులకు విజ్ఞప్తి చేశారు. దానికి రైతులు సానుకూలంగా స్పందిం చారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్ర మంలో బారాస డివిజన్ అద్యక్షులు కటికరెడ్డి అరవిం ద్‌రెడ్డి, రైతులు జక్కిడి మోహన్‌రెడ్డి, జక్కిడి శేఖర్‌రెడ్డి, జక్కిడి శ్రీనివాస్‌రెడ్డి, జక్కిడి సుదాకర్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, జక్కిడి హర్షవర్ధన్‌రెడ్డి, జక్కిడి శ్రీ కాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

**మొదటి పేజీ తరువాయి :** టపాసుల కాల్చారు. ఆకాశంలో వెన్నెల విరగాయడంతో అనేక మంది చంద్రవంక దర్శనం చేసుకుని సంభ్రమాశ్చార్యాల కు గురైనారు. భక్తులు సమీప ఆలయాలను దర్శించుకున్నారు. భక్తుల రాకపోకలతో ఆలయాలు సందడిగా మారాయి. **★కార్పొరేటర్ దంపతుల ప్రత్యేక పూజలు...** కార్తీక పౌర్ణమి సందర్భంగా మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునిత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు భరత్ నగర్ లోని అభయ ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భక్తులకు కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డబుల్ గోల్డ్ స్కీమ్ పేరుతో భారీ మోసం




**మొదటి పేజీ తరువాయి :** సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు అరెస్ట్ చేశారు. తమ కంపెనీ 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్కీమ్ లలో పెట్టుబడులు పెడితే అధిక మొత్తంలో తిరిగి చెల్లిస్తామని అమాయకుల చేత పెట్టుబడులు పెట్టించిన నిర్వాహకులు అమాయకుల వద్ద నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేశారు. వారిని నమ్మి అనేకమంది ప్రజలు కంపెనీలో పెట్టుబడులుపెట్టారు. వాటిని తిరిగి చెల్లించకుండా నిందితులు 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు మోసం చేశారు.దీంతో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డుకు చెందిన బాధితుడు నాయని హరికాంత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న సైబరాబాద్ ఈఓడబ్ల్యూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కలిదిండి పవన్ కుమార్ 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ ఎండీ, రావుల సత్యనారాయణ, బొద్దులు హరికృాష్ణ, వల్లూరు భాస్కర్ రెడ్డి, పగడాల రవి కుమార్ రెడ్డి, కొల్లాటి జ్యోతి, కురళ్ల మౌనిక, కుర్మల లావణ్యలు ఓ జట్టుగా ఏర్పడి 12 వెల్త్ క్యాపిటల్ సర్వీసెస్ పేరుతో కంపెనీ ఏర్పాటు చేశారు. బై బ్యాక్ ఓపెన్ ప్లాట్స్ స్కీమ్ని 25 నెలలకు ( రూ.8 లక్షల 8 వేలు) ప్రవేశపెట్టారు. ఇందులో ప్రతి వినియోగదారుడు కనీసం 2 గుంటల భూమిని కొనుగోలు చేయాలి, దీని కోసం వినియోగదారులు రూ. రిజిస్ట్రేషన్ ఛార్జీలు కలిపి రూ. 8.08 లక్షలు. దాని కోసం కంపెనీ ప్రతి కస్టమర్కు ప్రతి నెలా 4శాతం లాభం ఇస్తుంది, ఇది 25 నెలలకు నెలకు రూ.32,000 వేలు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చారు.బిజినెస్ అసోసియేట్కి 1శాతం కమీషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే డబుల్ గోల్డ్ స్కీమ్ కింద కస్టమర్ రూ. 4 లక్షల వరకు కనీస పెట్టుబడి పెడితే కంపెనీ కస్టమర్కు బాండ్ రసీదుని ఇస్తుంది. 12 నెలల వ్యవధి పూర్తయిన తర్వాత, చివరిలో వారు రూ. 8 లక్షల విలువైన స్విట్జర్లాండ్ ముద్రతో ఉన్న బంగారం బిస్కెట్లను అందిస్తుంది. ఈ గోల్డ్ చిట్స్ స్కీమ్ 20 నెలల ప్లాన్ కింద, కస్టమర్లు రూ. 5 లక్షలు ఇస్తామని యాజమాన్యం హామీ ఇచ్చింది. 19 నెలలకు 3 శాతం వడ్డీగా నెలకు రూ.15వేల చొప్పున తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ విధంగా నిందితులు సుమారు 3600 మంది సభ్యుల నుండి రూ.300 కోట్ల వరకు వసూల్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో 12 వెల్త్ క్యాపిటల్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకు లు 8 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా : సిఐ నరసింహ





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటానని సిఐ నరసింహ అన్నారు. శుక్రవారం వినాయ క్ నగర్ డివిజన్ పరిధిలోని వాయుపురిలో ట్రాఫిక్ సమస్యలను ఆయన పరిశీలించారు. ఇక్కడ మెయిన్ రోడ్ దాటడానికి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి తెలిపారు. ఇక్కడ డివైడర్ కొంచెం వెడల్పు పెంచాలని , టాంపర్డ్ లైన్ వేయాలి అని, అవి వేస్తే వచ్చే వాహనాలు కొంచెం స్లో అవుతాయని కార్పోరేటర్, సిఐకి వివరించా రు. అలాగే వాయిపురి సుమంగళి ఫంక్షన్ హాల్ లైన్ లో కొంత కాలంగా అక్కడ ఉన్నటు వంటి మెకానిక్ షాప్స్ వల్ల ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృాష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్,ఇక్కడ అక్రమంగా పార్క్ చేసిన వెహికల్స్ అన్ని క్లియర్ చేయిం చాలని ట్రాఫిక్ సీఐను కోరారు. అలాగే మెకా నిక్ షాప్స్ వారికి, ప్రజలకు ట్రాఫిక్ అంతరా యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు మల్లేష్ యాదవ్, సాయిసురేష్, శ్రీకాంత్, వెంకటేష్, జగదీష్ చారీ, పంజా శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నాంపల్లి కోర్టులో న్యాయవాదులకు ఉచిత కంటి వైద్య శిభిరం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ పల్స్ సహకారంతో న్యాయవాదులకు ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణ లో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు హాజరయ్యారు, సమగ్ర కంటి పరీక్షల నుండి న్యాయవాదులు ప్రయోజనం పొందారు. దృష్టిలోపం ఉన్న వారికి ఉచితంగా కళ్లద్దాలు కూడా అవసరం అయిన రోగులకు పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ,న్యాయవాదుల సంక్షేమం కోసం పాటుపడటంలో అసోసియేషన్ నిబద్ధతను ఎత్తిచూపారు, ఇప్పటి వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్లో ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించేందుకు సంఘం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సురేష్ హాజరై 200 మంది న్యాయవాదులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి శ్రీనాథ్ , ఉపాధ్యక్షుడు గోకుల్, కోశాధికారి రాజగోపాల్ లడ్డా, కార్యవర్గ సభ్యులు ఎన్.శివకుమార్, మల్లేష్, కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆశిష్ తదితరులు పాల్గొన్నారు. సాధు రామ్ హాస్పిటల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ కూడా ఈ కార్యక్రమ నిర్వహణ కు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారనీ అసోషియేషన్ సభ్యులు తెలిపారు.

## నకిలీ ఆధార్ -ఓటర్ -బర్త్ సర్టిఫికేట్లను తయారు చేస్తున్న ముఠాను పట్టుకున్న నార్త్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నకిలీ ఆధార్–ఓటర్‌బర్త్ సర్టిఫికేట్లను తయారు చేస్తున్న ఓ ఘరానా ముఠాను కమీషనర్ ఆఫ్ టాస్క్‌ఫోర్స్,నార్త్ జోన్ పోలీసులు, మహంకాళి పోలీసులుకల్సి ఆరుగురు నిందితులను పట్టుకుని, వారినుంచి పెద్ద ఏత్తున నకిలీ ఓటర్,నకిలీ గెజిటెడ్ అటెస్టెడ్ సైన్ ఫారాలు,బర్త్ సర్టిఫికేట్లు,పాస్ పోర్టుకు సంబంధించి నకిలీ డాక్యుమెంట్లు,బయో మెట్రిక్ పరికరాలు,3 కంప్యూటర్లు,ఓ ల్యాప్‌టాప్,రెండు ప్రింటర్లు తదితర వస్తువులన్ని సుమారు లక్షన్నర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర తెలిపారు. ఈ ముఠాకు సంబంధించి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.సి.పి. వివరాలను వెల్లడించారు. సికింద్రాబాద్ కళాసీగూడ ప్యాట్నీలోని సాయినాథ్ కాంప్లెక్స్‌కు చెందిన ఆర్.ఎస్. ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌ను నడపుతున్న యేల్గం రాజ్‌కుమార్ (42),ఎల్.బి.నగర్‌లోని ఏన్టీఆర్‌నగర్‌కు చెందిన మహ్మద్ మహబూబ్ (25),నామాలగుండు ప్రాంతానికి చెందిన చారమల్ల విజయలక్ష్మి (39),రాణిగంజ్‌కు చెందిన కూరపాటి పల్లవి (48),నామాలగుండుకు చెందిన బండి శంకర్ (48), గత 10 ఏళ్లుగా ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌ను తనవద్ద పనిచేస్తున్న రాచమల్ల విజయలక్ష్మి,కూరపాటి పల్లవి,మల్కాజ్‌గిరికి చెందిన గిరిరాజ్ అనిల్‌కుమార్ (27)లుకల్సి ఓ ముఠాగా ఏర్పడి,నకిలీ డాక్యుమెంట్లతో వివిధ రకాల సర్టిఫికేట్లను సృష్టించి,అందినకాడికి డబ్బులు సంపాదించుకున్నారు. ఈ ముఠాకు ప్రదాన నిందితుడు అయిన . రాజ్‌కుమార్‌కు దుర్బుద్ధిపుటి ,ఏకంగా మొదట నకిలీ ఓటర్,ఆధార్, పాన్ కార్డులను డెస్క్ టాప్ ఆప్లికేషన్ మ్యాజికాల్లీ/యూనివర్సల్ ఐ.డి. పేరిట ప్రింటింగ్ పరికరాలతో నకిలీ సర్టిఫికేట్లను తయారుచేస్తు న్నట్లు ఆయన చెప్పారు. అంతేగాక ఇతను నకిలీ బర్త్ సర్టిఫికేట్లను ప్రి ప్రింటెడ్ బర్త్ సర్టిఫికేట్ల ఫామ్స్‌ను తయారు చేస్తుండేవాడని,అందులో కేవలం చిరునామా మార్చి,నకిలీ ఆధార్,ఓటర్ కార్డులను తయారుచేస్తు న్నట్లు డి.సి.పి. తెలిపారు. ఇతను గెజిటెడ్ సంతకాలనుకూడ ఫోర్జరీ చేసి,నకిలీ సర్టిఫికేట్లమీద గెజిటెడ్ సంతకాలనుకూడ ఫోర్జరీ చేసేవాడని,కొత్తగా,రెన్యూవల్ పాస్‌పోర్టుల డాక్యుమెంట్‌లనుకూడ తయారు చేసేవాడని ఆయన తెలిపారు. నకిలీ ఐ.డి.లుపెట్టి ఏకంగా మారెడ్‌పల్లి మండల కార్యాలయం తహసిల్దార్‌ద్వారా జారీ చేసేవిధంగా నకిలీ కుల ధృవీకరణ పత్రాల నుకూడా ఓరిజినల్ సర్టిఫికేట్లను తయారుచేసి, అభ్యర్థులకు అందజేసేవాడని డి.సి.పి. పేర్కొన్నారు. సర్వ శిక్షా అభియాన్‌లో కాంట్రాక్టు ఉద్యోగిగా పనిచేస్తున్న మహబూబ్‌కూడ ఆధార్ కార్డులో తప్పులను సరిచేసేందుకు స్కూళ్ళకు సంబంధించిన సర్టిఫికేట్లను ఇతనిద్వారా అక్రమంగా జారీ చేయించి,అధికంగా డబ్బులు దండుకునేవాడని డి.సి.పి. తెలిపారు. నిందితురాలు రాచమల్ల విజయలక్ష్మి,కూరపాటి పల్లవిలు రాజ్‌కుమార్‌వద్దనే పనిచేస్తు నకిలీ డాక్యుమెంట్లు తయారుచేసి,నకిలీ సంతకాలను పెట్టించేందుకు వాడుకునేవాడని ఆయన తెలిపారు. పాస్‌పోర్ట్ ఏజంట్ అయిన బండి శంకర్‌కూడ తనకు తెలిసిన వారికి ఆర్.ఎస్. ఆన్‌లైన్‌ద్వారానే పాస్‌పోర్ట్ జారీకి నకిలీ సపోర్టింగ్ డాక్యుమెంట్లను తయారు చేయించేవాడని ఆయన పేర్కొన్నారు. బల్దియా సికింద్రాబాద్ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న గిరిరాజ్ అనిల్‌కుమార్‌ద్వారా రాజ్‌కుమార్ నకిలీ ఓటర్ గుర్తింపు కార్డులను తయారు చేయించుకు నేవాడన్నారు. ప్రధాన నిందితుడు రాజ్‌కుమార్ 2015 సంవత్సరుంనుంచి ఆర్.ఎస్. ఆన్‌లైన్‌ద్వారా జారీచేసిన డాక్యుమెంట్లలో ఓటర్ కార్డులు 5వేలు జారీచేస్తే,వాటిలో 1500 నకిలీవి, ఆధార్ కార్డులు 2వేలల్లో ఒక వెయ్యి నకిలీవి,పాస్ పోర్టుల్లో 1200లో 50 నకిలీ డాక్యుమెంట్లు,బర్త్ సర్టిఫికేట్లలో మొత్తం 2వేలు,పాన్ కార్డులుకూడ 1500 నకిలీగా తమ పోలీసు విచారణలో తేలినట్లు డి.సి.పి. తెలిపారు. రాజ్‌కుమార్ నడుపుతున్న ఘరానా ముఠాలో ఏ.శ్రవన్‌కుమార్ అనే ఏజంట్‌ను నేరెడ్‌మెట్‌లో అరెస్టు చేసి, అతన్ని విచారణ నిమిత్తం నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించడం జరిగిందని, ఇతనిమీద గత ఏడాది నకిలీ స్టాంప్స్ కేసుకూడ ఉందని,ఇతని మాదిరిగానే మరో నిందితుడు వద్దకూడ కంప్యూటర్‌గా పూర్తి డాటా ఉందని,ఇతను ఈ కేసునుంచి తప్పించుకుని తిరుగుతున్నట్లు డి.సి.పి. తెలిపారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు ప్రధాన నిందితుడిని పట్టుకుని తీగలాగితే,డొంకంతా కదిలినట్లు చేసిన నేరాలన్ని తమ పోలీసులముందు ఒప్పుకోవడంతో, ఆరుగురు నిందితులను పట్టుకుని,మహంకాళి పోలీసులకు అప్పగించినట్లు డి.సి.పి. సుధీంద్ర తెలిపారు. ఈ దాడి కేసులో నార్త్ జోన్ ఇన్‌స్పెక్టర్ కె. సైదులు, ఎస్.ఐ. పి. జ్ఞానదీప్,సి.రాఘవేందర్‌రెడ్డి, మహంకాళి ఇన్‌స్పెక్టర్ కె. పరశురామ్,ఎస్.ఐ.లు పి. జాన్ తదితరులు పాల్గొన్నారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

## బంజారాహిల్స్ తాజ్ క్రిష్ణాలో సూత్ర ఎగ్జిబిషన్ షురూ



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఆధునిక.... సంప్రదాయ మేళవింపు కలగలిపిన సూత్ర ఫ్యాషన్ అండ్ లైఫ్ స్టైల్ ప్రదర్శనను వారాహి సిల్క్స్ ఎండీ డాక్టర్ స్పందన మద్దుల, టాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ హిమజ శుక్రవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్పందన మద్దుల, హిమజ లు మాట్లాడుతూ దేశం లోని అనేక నగరాల మహిళా వ్యాపారవేత్తలు, డిజైనర్లు ఒకే వేదికలో విభిన్నమైన వస్త్ర, లైఫ్ స్టైల్ ఉత్పత్తులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 17 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో వెడ్డింగ్ సీజన్ షాపింగ్ అనుభూతిని కలిగించే ప్రత్యేకమైన ఫ్యాషన్, వెడ్డింగ్ ప్రత్యేక సేకరణలు, భారతీయ దుస్తులు, డిజైనర్ , వెస్ట్రన్ వేర్, ఇండియన్ అప్పారెల్, హ్యాండ్లూమ్స్, కాస్ట్యూమ్ డిజైనర్ జ్యువెలరీ తో పాటు గృహోపకరణాలు, పాదరక్షలు వంటి వేలాది రకాల ఉత్పత్తులను ఈ స్పెషల్ ఎడిషన్ లో 70 స్టాల్లు 50 వేల రకాలకు పైగా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నామని సూత్ర నిర్వాహకులు ఉమేష్ తెలిపారు. నగర సోషలైట్స్ తో పాటు వర్ధమాన నటులు శశికళ టికూ, మహి తదితరులు కూడా హాజరయ్యారు.

## ప్రమాదంలో గాయపడిన విలేకరికి బీఆర్ఎస్ నేతల పరామర్శ

**రూ. 15 వేలు ఆర్థిక సహాయం అందచేసిన మేకల రాముయాదవ్**



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి గాయాల పాలై ఈసీఐఎల్ లోని సూర్య ఆర్థో పెడిక్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఆంధ్రజ్యోతి దిన పత్రిక విలేకరి లక్ష్మారెడ్డిని శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాముయాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన, బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. తామంతా ఎల్ల వేళలా నీకు అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మేకల రాముయాదవ్, లక్ష్మారెడ్డికి తన వంతుగా 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజే శారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆత్మీయుల కలయికకు వేదికగా మారిన కార్తీక మాసం

**ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆత్మీయుల కలయికకు వేదిక కార్తీక మాసం అని, ఓ వైపు ఆధ్యాత్మిక వాతావరణం మరోవైపు వనభోజనాల పేరుతో సమారాధనలు ఎంత వైభవంగా జరుగుతాయని, ప్రత్యేకించి ఈ కార్తీక మాసంలో అన్నం ముందు అందరూ సమానమే అని చెప్పడమే వనభోజనాల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజునీ మర్యాదపూర్వకంగా కలిసి వివాహ వేడుకలకు, వనభోజనాలకు పలు శుభకార్యాలకు హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



# వాతావరణ మార్పుల వల్ల బహుముఖ సవాళ్లు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న స్కాట్ లాండ్ ప్రొఫెసర్, డాక్టర్ రాహుల్ రంజన్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : వాతావరణ మార్పుల వల్ల మనం బహుముఖ సవాళ్లను ఎదుర్కొంటున్నామని, మానవ కార్యకలాపాలు, వాతావరణ మార్పుల మధ్య సంక్లిష్టమైన పరస్పర చర్యను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని స్కాట్ లాండ్ లోని ఎడిన్ బర్గ్ విశ్వవిద్యాలయం పర్యావరణ,వాతావరణ న్యాయ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ రంజన్ హి తవు పలికారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో చిక్కుబడ్డ సంక్షోభం: హిమాలయాల్లో పర్యావరణ విధ్వంసం, న్యాయం అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. వాతావరణ మార్పు, విపత్తుల సాంద్రత, తీవ్రతపై, ముఖ్యంగా ఉత్తరాఖండ్ ప్రాంతంలో సంభవిస్తున్న పరిణామాలపై ఆయన దృష్టి సారించారు. దీనికి గల సాంకేతిక పరిష్కారాలను పదే పదే ప్రస్తావిస్తూనే, ఈ సంక్షోభాల భావోద్వేగ, మానవ కోణాలను విస్మరించడాన్ని ఆయన తప్పు పట్టారు. డాక్టర్ రంజన్ తన వినూత్న పరిశోధన ద్వారా హిమాలయ ప్రాంతంలో వాతావరణ వైపరీత్యాల లోతైన చిక్కులను అర్థం చేసుకోవడానికి శోకంని ఒక ముఖ్యమైన అంశంగా పరిచయం చేశారు. వాతావరణ సంక్షోభం చుట్టూ మన కథనాలను రూపొందించడంలో మానవ బాధలను గుర్తించడం, ధృవీకరించడం చాలా అవసరమని ఆయన వాదించారు. వాతావరణ మార్పు ప్రభావిత కమ్యూనిటీలపై తీసుకునే భావోద్వేగ నష్టాన్ని బహిరంగంగా గుర్తించాలని సూచించారు. ఈ చర్చలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని, వాతావరణ విపత్తుల యొక్క మానవ కోణాలను అన్వేషించడానికి, వాతావరణ సంభాషణలో భావోద్వేగ కథనాలను ఏకీకృతం చేయాల్సిన ఆవశ్యకత గురించి తెలుసుకున్నారు.

## నేటి బాలలు భారతదేశానికి పట్టుగొమ్మలుగా ఎదిగి దేశ రక్షణకు నడుంబిగించాలి : దేవర వంశీ





అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః నేటి బాలలు దేశానికి పట్టుగొమ్మలుగా ఏదిగి,దే శ రక్షణకు నడుంబిగించి,తల్లిదండ్రులు,గురువుల పేరు,ప్రతిష్టలను నిలపాలని మాజీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ తనయుడు,బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ పిలుపునిచ్చారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం భోజగుట్ట శివాజీనగర్‌లోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల సాంస్కృతిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నందుకు విద్యార్థులు నిరాశకు గురికావద్దని,ప్రభుత్వ పాఠశాలలు విధ్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని,గతంలో ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివి,నేడు ఎన్నో ఉన్నత శిఖరాలను అధీరోహించి, అన్ని రంగాల్లో తమ ప్రతిభను కనబర్చి పాఠశాల పేరు,ప్రతిష్టలను నిలుపుతున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవర వంశీని ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అంతకుముందు విద్యార్థులందరుకల్సి పాఠశాల ఉపాధ్యాయులను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవర వంశీ,ప్రభుత్వ బస్తీ దవాఖాన తరపున డా. భరత్, డిప్యూటీ ఈ.ఓ. కార్యాలయంనుంచి ముస్తఫా,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రధానోపాధ్యాయులందరు విద్యార్థులందరికి ప్రత్యేకంగా బాలల దినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. ప్రారంభంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. చివరగా ముఖ్య అతిథి దేవర వంశీ చేతులమీదుగా సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ప్రత్యేకంగా బహుమతులను అందజేసి,వారికి అభినందనలు తెలియజేశారు.

## సర్వే సమాచారాన్ని ప్రభుత్వమే సేకరించి గోప్యంగా ఉంచుతుంది



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సర్వే సమాచారాన్ని ప్రభుత్వమే సేకరించి గోప్యంగా ఉంచుతుందని, భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే విధంగా, పారదర్శకంగా ప్రభుత్వం సమాచారం సేకరిస్తుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాచుపల్లి హిల్ కౌంటీ లోని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి నివాసం వద్ద నిర్వహించిన సర్వే లో మేయర్ పాల్గొని వివరాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలుస్తుందన్నారు. ప్రజల యొక్క స్థితి గతులు తెలుసుకునేందుకు, భవిష్య ప్రభుత్వ ప్రణాళిక ద్వారా మంచి మార్పు తీసుకువచ్చే దిశగా ప్రజలను భాగస్వామ్యులను చేసుకుని ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సర్వే ద్వారా ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని, ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా ఎన్యూమారేటర్లకు పూర్తిగా సహకరించాలని సూచించారు.

## మల్లన్న గుడిలో భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు

### శివ కేశవ నామస్మరంతో మారుమ్రోగిన మల్లన్న గుడి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్తీక మాసం ఆధ్యాత్మిక మాసం. ఈ నెలలో ప్రతి రోజూ పవిత్రమైనదే. నదీ స్నానం, దానాలు, పూజలు అన్నీ శుభాలను ఇచ్చేవే. కార్తీక మాసంలోని పౌర్ణమి రోజున శివుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. శుక్రవారం నిజాంపేట్ వాటర్ ట్యాంక్ వద్ద కల మల్లన్న గుడి (శివాలయం) నందు శుక్రవారం కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజామునుండే పరమశివుని దర్శనం, రుద్ర భిషేకాల నిమిత్తం తరలి వచ్చారు. అనంతరం కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం బారికేడ్ల ఏర్పాటు చేశారు. దీపారాధన కోసం విశాలమైన స్థలం, రద్దీనియంత్రణ తదితర అంశాలలో ఆలయ వ్యవస్థాపక ఏనుగుల వారి కుటుంబం ఏర్పాట్లు బాగున్నాయని భక్తులు అభినందించారు. శివ కేశవ నామస్మరంతో పిల్లలు పెద్దలు పరవశించిపోయారు.

## బీసీ సంఘాల పోరాటాల ఫలితమే నేటి కులగణన

### మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ నేత భాగ్యలక్ష్మి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ సంఘాల పోరాటాల ఫలితమే నేటి కుల గణన, దశాబ్దాలుగా కులాల లెక్కలు లేకనే మనం అన్ని రంగాల్లో నష్టపోయామని ఓ బి సి సెంట్రల్ కమిటీ జాతీయ అధ్యక్షులు ఎం. భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఐదేళ్లుగా బీసీ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ ను కేటాయించాలన్న డిమాండ్ ను సహకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. కుల గణనతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ మహిళలకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు. ఆరెకటిక, ముదిరాజ్, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ ,గొల్ల కురుమ, గౌడ, మున్నూరు కాపు మరియు సంచారజాతులకు మహిళలను ఛైర్మన్ లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలను నిర్లక్ష్యం చేసినందుకే గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పామన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదానికై ఆంధ్ర నాయకులతో చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఈనెల 20న సెక్రటేరియట్లో మంత్రిని ఒబిసి సెంట్రల్ కమిటీ ప్రతినిధులు, బిసి మహిళా సమాఖ్య ప్రతినిధులు కలుస్తామని ఆమె పేర్కొన్నారు .

## శ్రీ నల్లపోచమ్మ, ఎల్లమ్మ ఆలయానికి జిల్లా గణేష్ నేత రూ.20వేల విరాళం



కూకట్ పల్లి మేజర్ న్యూస్; శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్ టి ఆర్ నగర్ ఆలయ శ్రీ నల్లపోచమ్మ, ఎల్లమ్మ ఆలయానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత రూ. 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక పూర్ణమి సందర్భంగా ఆలయ కమిటి సబ్యులు మలేష్, నాగరాజు, సాయి, తదితరుల సమక్షంలో అందజేశారు. ఈ ఆలయం నిర్మాణంలో ఉనందున దాతలు ఆలయ కమిటీ సభ్యులకు సహకరించి ఆలయ నిర్మాణంలో భగస్వాములు అవ్వాలని వారు అన్నారు.

## అమేజింగ్ కిడ్ ‘అగ్గి అభిజ్ఞ ’ పాటల విజేత!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః అగ్గి వెస్ట్ సిటీ మియాపూర్ జనప్రియ స్కూల్ కు చెందిన అభిజ్ఞ(8వ తరగతి) తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన పాటల పోటీలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుని అబ్బురపరిచింది. మెమెంటో ,సర్టిఫికేట్‌తో పాటు రూ.2వేల నగదు బహుమతిని అభిజ్ఞ అందుకుంది. సంగీత నాటక అకాడమీ, తెలంగాణసాహిత్య అకాడమీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల పోటీల్లో అభిజ్ఞ ఈ ఘనత సాధించింది.అభిజ్ఞ వీణ వాదనలో కూడా దిట్ట!.బాలరత్న , వర్సెడ్ బూమ్ , అమేజింగ్ కిడ్,ఇండిపెండెన్స్ డే అవార్డులను గతంలో సాధించింది అభిజ్ఞ. గానకిరణం, వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కించుకుంది.స్వర్ణనంది అవార్డు, జీనియస్ గ్లోబల్ అవార్డులను ఈ చిన్నారి అందుకోవడం విశేషం!అలేఖ్య పుంజాల(సంగీత నాటక అకాడమీ), బాలాచారి(సాహిత్య అకాడమీ),పసుమర్తి శేషుబాబు చేతుల మీదుగా పాటల విజేత అభిజ్ఞ బహుమతిని అందుకుంది.

# ట్రాఫిక్ నియంత్రణ పేరుతో వ్యాపారులను ఇబ్బందులు పెట్టొద్దు

## శాసనసభ్యులు దానం నాగేందర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నియంత్రణ పేరుతో 50 ఏళ్లుగా వ్యాపారాలు చేసుకుంటున్న యాజమాన్యాలను చలాన్ల పేరుతో వేధింపులకు గురి చేయొద్దని ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే దానం నాగేందర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు. శుక్రవారం నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుంచి కింగ్ కోటి హాస్పిటల్ వరకు సెకండ్ హ్యాండ్ వాహన వ్యాపారుల ఫిర్యాదు మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్దేశపూర్వకంగా నిబంధనలను అతిక్రమించి వాహనాలను నిర్దేశించిన తెల్లటి లైను లోపలనే వాహనాలను నిలపాలని యజమానులకు తెలిపారు. లైను దాటి వాహనాలను రోడ్డుపై నిలిపితే తప్పనిసరిగా ట్రాఫిక్ వారు ఫైన్ వేస్తారని అన్నారు. ఈ ప్రాంతంలో ఎంతో నమ్మకంతో 50 ఏళ్లుగా తన మనుషులుగా ఎవరికి ఇబ్బంది కలగకుండా నమ్మకమే పెట్టుబడిగా సెకండ్ హ్యాండ్ వాహన వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి వారిపై అకారణంగా రూ. 4 వేల నుంచి 5 వేలు ఒక్కో వాహనం పైన ఫైన్ వేస్తే వారు వ్యాపారాలు చేసుకోలేరని తెలిపారు. ఒక్కో వాహనంపై వచ్చే కమిషన్ వారికి కేవలం రూ. 1500 నుంచి 2000 వరకు మాత్రమే ఉంటుందన్నారు. ట్రాఫిక్ వారు నిబంధనల పేరుతో చలానాలు వేస్తే వారి వ్యాపారాలు దెబ్బతిని వారి కుటుంబం రోడ్డుపైకి వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. నిర్దేశిత లైను మేరకు మాత్రమే వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని వాహన యజమానులకు తెలిపారు. ప్రత్యేకంగా ఈ రోడ్డులో పాఠశాలలు, జిల్లా ఆసుపత్రి ఉన్న నేపథ్యంలో నిత్యం రద్దీగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. కనుక వ్యాపారులు నిత్య రద్దీని దృాఎష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా మసులుకోవాలని తెలిపారు. అకారణంగా ట్రాఫిక్ వారు యాజమాన్యాల వారిని వేధిస్తే తాను సహించమని పోలీసు, ట్రాఫిక్ అధికారులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సెకండ్ హ్యాండ్ వాహన వ్యాపారు, కార్యకర్తలు, వివిధ సంఘాల నేతలు, ట్రాఫిక్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



**సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ :** తాము ఉద్దేశపూర్వకంగా ఎవరికీ చలానాలు వేయము. నిబంధన అతిక్రమిస్తేనే వేస్తాము. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతం కావడంతో తమకు ఫిర్యాదులు బాగా వస్తున్నాయి. అందుకే నిబంధనలను కఠినంగా అమలు చేశాము. ఇప్పటికే వాహన షాపు వాళ్లతో ఏసిపి మూడుసార్లు పైగా సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించారు. అయినా వారి తీరు మారకపోవడంతో మేము యాక్షన్ లోకి దిగాల్సి వచ్చింది. ట్రాఫిక్ జాం లేకుండా చూడడం మా పని. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించము. రూ. 5వేల ఫైన్ లు వాహనాలపై ఎప్పుడు వేయలేదు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు నిర్దేశిత వైట్ లైన్ దాటి వాహనాలను పార్కు చేయొద్దు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలి.

# ఎల్ఎస్ నగర్‌లో పవర్ బోర్ మరమ్మతు పనులు ప్రారంభం



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలో జే ఎల్ ఎస్ నగర్ లో శిథిలావస్థకు చేరిన పవర్ బోర్ మరమ్మత్తు పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గౌతం నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ... ఎల్ ఎస్ నగర్ లో పవర్ బోర్ పాడై పోవడం తో స్థానికులు వాడుక నీటి కోసం తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యను స్థానికులు , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృాఎష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన స్పందించారని తెలిపారు. ఆయన, ఆదేశాలతో పవర్ బోర్ మరమ్మత్తు పనులు ప్రారంభమైనాయని నాయకులు తెలిపారు. తాము కోరిన వెంటనే స్పందించి, బోరు మరమ్మత్తు చేయించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు ఈ సందర్భంగా స్థానికులు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ ఎండి ఫరీద్, జన్నయ్య, ప్రభాకర్, పరమేష్, పాండ న్న, బాలరాజు, యాదన్న, పివి సత్యనారా యణ, నాగరాజు, లక్ష్మణ్, సాయి, శేఖర్, గౌతమ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజం ఎప్పటికీ కేటీఆర్ ఆడే నికృష్ట రాజకీయ క్రీడను సహించదు : డా.సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : లగచర్ల దాడిలో మొదటి ముద్దాయి కేటీఆరే.. చేసిన తప్పుకు శిక్ష అనుభ వించాల్సిందే అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం అన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణలో నికృాఎష్టమైన రాజకీయ క్రీడకు కేటీఆర్ తెర తీశారని, అధికారం పోయిందనే అక్కసుతో కేటీఆర్ అనువనువు ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడమే ఎజెండాగా బిఆర్ఎస్ కుట్ర పన్నుతోందని విమర్శించారు. తెలంగాణ రైతాంగం మీకు ఓట్లు వేయలేదని వారిమీద కక్షకట్టి కేటీఆర్ రెచ్చగొడుతున్నారని అన్నారు. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే కేటీఆర్ భుజాలు తడుము కుంటున్నారని, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ద్వారా కేటీఆర్ లగచర్ల కుట్ర చేసారని అన్నారు. మల్లన్నసాగర్ కోసం గత ప్రభుత్వం 12 గ్రామాల ప్రజలను బెదిరించి, దౌర్జన్యం చేసి భూసేకరణ చేసిందని, పదేండ్లు రాష్టంలో అప్రకటిత ఎమర్జెన్సీ బిఆర్ఎస్ అమలు చేసిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సొంత పార్టీ నేతలు ఒక్కరితో అయిన మాట్లాడారా, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కూడా కేటీఆర్ ను నమ్మడం లేదన్నారు. అభివృాఎద్ధిని అడ్డుకోవడానికి కేటీఆర్ నీచాతి నీచమైన కుట్రలకు పాల్పడుతున్నాడని, దళిత, గిరిజన, బీసీ బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపడానికీ, ఉపాధి కల్పనకు ప్రభుత్వం కొడంగల్ లో భూ సేకరణ జరువుతుందని అన్నారు. కాలుష్య రహిత ఫార్మా విలేజ్ లో తీసుకురావడం ప్రభుత్వ ఆలోచనని, పరిశ్రమలు వస్తే తెలంగాణ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారని అన్నారు.

# బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన సెయింట్ జాన్స్ హై స్కూల్ యాజమాన్యం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నిన్న జరిగిన జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా వారాసిగూడాలోని ప్రముఖ విద్యా సంస్థ సెయింట్ జాన్స్ హై స్కూల్ లో వినూత్న రూపంలో బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విద్యార్థులకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంకం శ్రీకాం విద్యార్థి లాగా పాఠశాల యూనిఫాం వేసుకొని రావడం పిల్లలకు శుభాకాంక్షలు తెలుపుతూనే పిల్లలతో కలిసి ఆడడం వారిని ఉత్తేజపరిచారు. శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధాని అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం రోజున నెహ్రూకు ఎంతో ఇష్టమైన పిల్లలకు తన పుట్టిన రోజును బాలల దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయించారు. నేటి బాలలే రేపటి భావి భారత నవ నిర్మాతలుగా దేశ ఉన్నతి కోసం పాటుపడాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితమే ఈ మన దేశం కాబట్టి వారిని స్మరిం చుకుంటూ వారి అడుగుజాడల్లో నిలుస్తూ మన లక్ష్యం వైపు దూసుకెళ్ళాలని కోరారు. అలాగే చదువుతో పాటు మన నాగరికత, సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, పండుగలను మున్ముందు తరాలకు కూడా చేరేలా మనమే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. ఆర్. ధరణి రాణి, మేఘ, సుప్రియ, దేవాశిష్, అధ్యాపక బృందం అయిన సుధా కర్ నాయక్, ఉమామహేశ్వరి, స్వర్ణలత, శైలజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై జె .బి.ఎస్‌లో ఆర్.టి.సి డ్రైవర్లకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు



హైదరాబాద్/ మేజర్ న్యూస్ : ఆర్ .టి.సి డ్రైవర్లు, ప్రైవేట్ డ్రైవర్లకు ఆదర్శంగా ఉండాలని,నార్త్ జోన్ ఏ.సి.పి, శంకర్రాజు గుర్తు చేశారు. శుక్రవారం జే బి ఎస్ బస్ స్టేసిన్ లో ఆర్టీసీ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధలనపై అవగాహన కార్యక్రమం జరిగింది.ప్రతి పౌరుడూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని నార్త్ జోన్, ట్రాఫిక్ ఏ.సి.పి శంకర్ రాజు అన్నారు. జె .బి.ఎస్ లో చెంగిచెర్ల డిపోకు చెందిన (50) మంది ఆర్.టి.సి. డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారావారికి అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం అంటేనే సురక్షిత ప్రయాణం అని ప్రజలు విశ్వసి స్తున్నారని ఆయన మరోమారు గుర్తు చెసారు. బస్సు లో సుమారు 40 నుండి 50 మంది ప్రయాణికుల ప్రాణాలు, డ్రైవర్ చేతిలోనే ఉంటాయన్నారు. ఎల్లప్పుడూ జాగ్రత్తగా బస్సును నడువుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో శంకర్ రాజు ఏ.సి.పి.నార్త్ జోన్, ట్రాఫిక్, ఆర్.టి.సి కి చెందిన ఖుస్రూ షా ఖాన్, సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్, శ్రీమతి కవిత, చెంగిచెర్ల డిపో మేనేజర్ శ్రీమతి. కవిత, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ట్రైనర్, కాళేశ్వర్ పాల్గొన్నారు.

# కార్తీక దీపం పరమేశ్వరుని స్వరూపం

## కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి,మేజర్ న్యూస్: 'కార్తీక దీపం' పరమేశ్వరుని స్వరూపమని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించు కొని శుక్రవారం ఉదయం ఆమె లాల్ వాణి నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నూతన హాల్ నిర్మాణ పనులను కార్పొరేటర్, కాలనీ వాసులతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆమె, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్తీక దీపారాధన చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనదన్నారు. ఈ దీప కాంతులు ప్రజల జీవితాల్లో మరిన్ని ఆనందపు వెలుగులు నింపాలని మహా శివున్ని తాను ప్రార్థించినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాల్, మధులేటి, నరేష్, ఉమాకాంత్, కృాఎష్ణ, కృాఎష్ణ మూర్తి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

### సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో

# సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ దంపతులు



నల్లకుంట, మేజర్ న్యూస్: కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని శుక్రవారం ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరువుకున్నారు.నల్లకుంటలోని శంకరమఠంలో పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు దీపారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా బాగ్ అంబరపేట శివం రోడ్ లోని శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ దేవాలయం లో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతమును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ దంపతులు పాల్గొన్నారు.పలువురు దంపతులు వురోహితులకు దీపాదానం జరిపారు.

# సమగ్ర కులగణన పట్ల హర్షం : ఆళ్ళరామకృష్ణ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసేందుకు సాహసోపేత నిర్ణయం చేసి అమలు చేస్తున్నందుకు ఆళ్ళరామకృష్ణ( మాజీ చీఫ్ ఇంజనీర్ ,తెలంగాణ విద్యుత్శాఖ )సామాజిక వేత్త పేర్కొన్నారు. గురువారం గాంధీభవన్లో కాంగ్రెస్నేతలను కలసి ఆయన అభినందించారు.బీఆర్ఎస్, బీజేపీ ప్రతిపక్షపార్టీలు ప్రజల్లో ఎన్నో అపోహలు, అడ్డంకులు సృష్టించినా, సీఎం రేవంత్రెడ్డి బలమైన సంకల్పంతో సమగ్రకులగణన సర్వేకు ముందుకురావడం దేశంలోనే గొప్ప విషయమని, స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ చారిత్రిక ఘట్టమన్నారు. ఈ కులగణనతో బీసీ కులాల ప్రజల జనాభాకూడా తేటతెల్లమవుతుందని అన్నారు. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ జాబితానుండి తొలగించిన గవర తదితర కులాలను మళ్ళీ బీసీ జాబితాలో చేర్చేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అన్నిరంగాల్లో బీసీ కులాల ప్రజలకు రావాల్సిన న్యాయబద్ధమైన సమాన వాటా సమగ్రాభివృద్ధి కోసం ఈ కులగణన దోహదపడుతుందని ఆళ్ళరామకృష్ణ పేర్కొన్నారు. ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీల్లో పనిచేసే బీసీకులాల నాయకుల ఏకంకావాలని, రాజకీయ బానిసత్వానికి వ్యతిరేకంగా బీసీ కులాల్లో విద్యావంతులైన యువత ఉద్యమించాలని కోరారు.సమగ్ర కులగణన విషయంలో తెలంగాణ రాష్ట్రంలోని బీఆర్ఎస్ , బీజేపీ ద్వంద్వనీతిని ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. కులగణనకు అన్నిపార్టీలు తమ మద్దతు తెలపాలని ఆళ్ళరామకృష్ణ పేర్కొన్నారు. ఏపీలో గవర సామాజిక వర్గానికి కార్పొరేషన్ ఇచ్చిన ఏపీ ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు.కార్పొరేషన్కు విధులు, నిధులు కెటాయించాలని కోరారు.

## షుగర్ వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండి పరీక్షలతో వ్యాధి నివారణకు దృష్టిని కేంద్రీకరించాలి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో 12శాతం మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారని, షుగర్ వ్యాధి ప్రమాదకరంగా మారడంవల్ల,ప్రజలు వెంటనే అప్రమత్తంగా ఉండి,సకాలంలో పరీక్షలతో వ్యాధిని గుర్తించిఆరోగ్యవంతమైన జీవనాశైలితో ఈ వ్యాధిని అదుపులో ఉంచేందుకు దృష్టిని కేంద్రీకరించాలని ఐ.ఏం.ఏ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారకానాథ్రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి డా. వి. ఆశోకులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నవంబరు,14 ప్రపంచ డయాబెటిస్ దినాన్ని పురస్కరించుకుని,తమ కార్యాలయంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు షుగర్ వ్యాధిపట్ల నిర్లక్ష్యం చేస్తే,గుండె, కిడ్ని,చర్మ,నరాలు,కంటి వ్యాధులబారిన పడేఅవకాశం ఉందని వారు హెచ్చరించారు.షుగర్ వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత,షుగర్ను అదోక రుగ్మత అని భావించకుండా ఆదొక జీవనశైలిగా మార్చుకుని,గుండె ధైర్యంతో ఉండాలని వారు సూచించారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి రోజు 30 నిమిషాలపాటు వ్యాయామం చేయాలని,ఫైబర్ ఫ్రూట్స్,గ్రేయిన్స,కూరగాయలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం,ఇంటిలోనే గ్లూకో మానిటర్సను సమకూర్చుకోవడం,వ్యాధిలా ఏలాంటి తీవ్రత ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు కోరారు..

## జిల్లా కలెక్టరేట్లో నిరసన ప్రదర్శన నిర్వహించిన తెలంగాణ ఉద్యోగులు-గెజిటెడ్ అధికారుల జే.ఏ.సి. ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః వికారాబాద్ జిల్లాలో జిల్లా కలెక్టర్పై,జిల్లా అధికారులపై జరిగిన దాడిని తవ్రంగా ఖండిస్తూ టిజిఈజేఏసి,హైదరాబాద్ జిల్లా శాఖ తరపున గురువారం జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఏత్తున ఉద్యోగులు,అధికారులు నల్ల బ్యాడ్జిలు పెట్టుకుని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దాడి ప్రజాస్వామిక విలువలకు చేటుఅని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకోని,దోషులను కఠినంగా శిక్షించాలని టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ,ముజీబ్,టి.జి.ఓ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ,వంగా రవీందర్రెడ్డి, గౌతంకుమార్, మధుసూదన్రెడ్డి,గోల్కొండ సతీష్ లు వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,టి.ఎన్.జి.ఓ.జిల్లా అధ్యక్షులు ఎస్.విక్రమ్కుమార్,అధ్యక్షులు ఏం.ఏ.ఖాదర్ అలీ, జి. ఆశన్న, కె.ఆర్.రాజ్కుమార్,కె. శ్రీకాంత్, హరికృష్ణ పంతులు, డా. కె. విద్యాసాగర్,




వెంకటరమణారెడ్డి,డా. ఎన్. సురేందర్,కురాడి శ్రీనివాస్,ఏంజులారెడ్డి, ఉమారెడ్డి తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తంచేశారు.

## కత్తితో బెదిరించి,దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు సిసిఎల్ 1-2 నిందితులను అరెస్టుచేసిన అబిడ్స్ డివిజన్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః అపార్టుమెంట్లోకివెళ్ళి వాచ్మెన్ను కత్తితో బెదిరించి,సెల్ఫోన్ను తస్కరించడం,వాకింగ్ చేస్తున్న మరోకరిని బెదిరించి, సెల్పోన్ లాక్కొవడంలో వాగ్వివాదం చోటుచేసుకోవడంతో,సిసిఎల్లు ఏకంగా అతనిమీద కత్తితో దాడి చేయడంతో స్వల్పంగా గాయంచేసి,సెల్పోన్ను లాక్కెల్లిన నిందితులను కేవలం 12 గంటల్లోనే అదుపులోకి తీసుకుని వారివద్దనుంచి ఓ యాక్టివా ద్విచక్రవాహనం,ఓ పొడపాటి కత్తి,ఓ సామ్సంగ్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ తెలిపారు. వీరిద్దరిని అరెస్టు చేయడంలో అబిడ్స్,ఖైరతాబాద్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, ఇద్దరు సిసిఎల్లను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన చెప్పారు. అదనపు డి.సి.పి. బి. ఆనంద్,అబిడ్స్ డి.ఐ. కె. నరసింహ,ఖైరతాబాద్ డి.ఐ. సిహెచ్. సైదులులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి, నిందితులను కేవలం 12 గంటల్లోనే పట్టుకున్నందుకు డి.సి.పి. ప్రత్యేకంగా అబిడ్స్,ఖైరతాబాద్ పోలీసు అధికార,సిబ్బందిని అభినందించారు.

## 'స్థపతి'కి యంగ్ లీడర్ అవార్డు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః దుర్గస్థపతి(పాలమూరు) ఓయూ నుండి సైబర్ లా చేసారు. హైకోర్టు న్యాయవాదిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పొలిటికల్ కన్సల్టెంట్గా రాజకీయ సలహాదారునిగా పలువురు అగ్రనేతలకు సలహాదారుగా ఉన్నారు. ఏసీబీ ఎడ్యుటెక్ సంస్థ వ్యవస్థాపకులు వీరు. మహిళాశిశుసంక్షేమ కార్యక్రమాలకు చేయూతనందిస్తున్నారు స్థపతి. విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వీరి సేవలకు గాను న్యూఢిల్లీలో విశ్వకర్మ యంగ్ లీడర్ అవార్డును ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది. సంస్థవ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరిఎంపీలు ఈటెల రాజేందర్ , మల్లురవి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, తల్లోజు ఆచారి,పటేల్ విగ్రహ స్థపతి అనిల్ సుతార్ తదితరులు ముఖ్యఅతిథులుగా విచ్చేసి స్థపతిని అభినందించారు.

## చిన్నారి 'ఆద్య' నృత్యం మనోహరం



వి.ఆద్య(8)చిన్నారి .నృత్యగురువు 'రమ్య' సాధక స్కూల్ ఆఫ్ డాన్స్ విద్యార్థిని. తల్లిదండ్రులు-దివ్య, అజయ్కుమార్.అక్షర ఇంటర్నేషినల్ స్కూల్లో 3వ తరగతి చదువుతుంది. బంగారు తెలంగాణఫోక్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో జరిగిన బాలల దినోత్సవంలో సంప్రదాయ నృత్యాలతో ఆద్య అలరించింది. గ్రంథాలయ సంస్థ ఉద్యోగసంఘాల మాజీ నేత వేదకళ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు! **-ముషీరాబాద్,మేజర్న్యూస్**

## ఘనంగా కాంగ్రెస్ నేత ఫసీయుద్దీన్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సీనియర్ నేత మహమ్మద్ ఫసీయుద్దీన్ జన్మదిన వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి వారికో తినిపించారు. కాంగ్రెస్ నాయకులు ఆయనను కలిసి పూలబోకే,శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోరి.సత్యమూర్తి, బ్రహ్మయ్య,మోయిన్, రామకృాఎష్ణ,వీరాచారి, రాము, జలాల్, మారియో, సయ్యద్ అత్తర్, కరీం తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి,మేజర్ న్యూస్: బయటకు వెళ్లినప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ సూచించారు. గురువారం సాయంత్రం వెస్ట్ శ్రీ కృాఎష్ణ నగర్ కమ్యూనిటీహాల్ లో కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్బంగా పిల్లలు రోడ్ సేఫ్టీ పైణ ఇచ్చిన స్పీచ్ ను ఆయన అభినందిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ..పిల్లలు బయటకు వెళ్ళినవుడు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. రోడ్ దాటి వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను గుర్తించి రోడ్ దాటాలని, ఫుట్ పాత్ పైన నడవాలని కోరారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ టూ వీలర్స్ ,ఇతర బైక్ లు నడపవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో రామకృాఎష్ణ, శ్రీనివాస్, రాము, లక్ష్మణ్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

## బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ను కల్సిన మేరు కుల సంఘం నేతలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః చేతి వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్థులకు బి.సి. కార్పొరేషన్ద్వారా ఆర్థికంగా ఆదుకోవాలంటూ రాష్ట్ర మేరు సంఘం నేతలు కె. వేంకటేష్,కీర్తి రాజ్గోపాల్,నరసింగరావు,సంగేవార్, లక్ష్మినారాయణల ప్రతినిధి బృందం ప్రత్యేకంగా కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్గౌడ్నుకల్సి వినతిపత్రం అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ నేత సంతోష్ గుప్తా తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నవరతన్ ఇండోరియా



అబిడ్స్జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః గన్ఫౌండ్రి డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సంతోష్ గుప్తా తండ్రి స్వర్గీయ పసుపర్తి పురుషోత్తం గుప్తా ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్వర్గీయ పసుపర్తి పురుషోత్తం గుప్తా చిత్రపటానికి ఆయన తనయుడు సంతోష్ గుప్తా ప్రత్యేకంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ మమతా గుప్తా, సంఘ సేవకుడు,పరశురామ్ సేవా మండల్ వ్యవస్థాపకులు నవరతన్ ఇండోరియా,బి.జె.పి.నేత బాలాజీ హివరేలుకూడా పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఘనంగా జరిగిన బాలల సాంస్కృతికోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సారస్వత పరిషత్తు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన కోడూరు శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం అరుదైన దృశ్యాలను ఆవిష్కరించింది. ఒకవైపుఏకపాత్రాభినయాలు, గీతాలాపనలు, మరోవైపు వ్యాసరచన, పుస్తక సమీక్షా రచన, వక్తృత్వ పోటీలతో పరిషత్తు ప్రాంగణం ప్రతిధ్వనించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 100కు పైగా ఉన్నతపాఠశాలలకు చెందిన సుమారు 1200 మంది విద్యార్థులు వివిధ అంశాల్లో పోటీపడ్డారు. తొలుత వచన కవిత,,పద్య కవిత,కథ,చిత్రలేఖనం పోటీలకు రచనల్ని ఆహ్వానించగా 1120 ఎంట్రీలు వచ్చాయి. శుక్రవారం అప్పటికప్పుడు శీర్షికలు ప్రకటించి వ్యాసరచన, వక్తృత్వం,సమీక్షారచన, ఏకపాత్రాభినయం, పాటల పోటీ నిర్వహించగా 150 మంది పాల్గొన్నారు. బాలల్లో ప్రతిభ కు లోటు లేదని ఈ పోటీలు రుజువు చేశాయి. సాయంత్రం బహుమతి ప్రదానోత్సవానికి విచ్చేసిన విద్యార్థులతో డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరం కిటకిటలాడింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శాంతా వసంతా ట్రస్టు అధ్యక్షులు పద్మభూషణ్ డాక్టర్ కే ఐ వరప్రసాదరెడ్డి ముఖ్యఅతిథిగా, తెలంగాణ ప్రభుత్వపూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో బాలలు విచ్చేసిన అరుదైన కార్యక్రమం అని సంతృప్తి వ్యక్తం చేశారు. యాంత్రికత పెరిగిపోతున్న ఈ కాలంలో ఆలోచనలు కలిగించే ఇటువంటి కార్యక్రమాల ద్వారా బాలల్లో సృజనాత్మకత పెరిగి ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదం కలుగుతుందని అన్నారు. ఆచార్య శివారెడ్డి మాట్లాడుతూ బాలల వ్యక్తిత్వ వికాసానికి కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలకు విశేషమైన స్పందన వస్తున్నదని అన్నారు. 80 సంవత్సరాల చరిత్ర కలిగిన తెలంగాణ సారస్వత పరిషత్తు ఇప్పుడు కొత్త మలుపు తీసుకుని భావి రచయితలను, కళాకారులను రూపొందించే కార్యక్రమాలు చేపడుతున్నదని డాక్టర్ రమణాచారి అన్నారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతో పన్యాసం చేస్తూ బాలల సమీకృత వ్యక్తిత్వ వికాస కోసం పలు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంగీతాన్ని గురించి కలగా కృష్ణమోహన్, నాట్యకళను గురించి డాక్టర్ సుమిత్రా పార్థసారథి, నాటక కళను



గురించి డాక్టర్ జె. విజయ్ కుమార్జీ తదితరులు ప్రసంగించారు. బాల ప్రతిభా వంతులు అనే ప్రత్యేక సదస్సులో 11 ఏళ్ల బాలిక రెండు శతకాలు రచించి రెండు అష్టావధానాలు చేసిన లక్ష్మి అహల మొదలైన బాలలు తమ విశేషాలు వివరించారు. 75 మందికి పైగా 500 రూపాయలు నగదు బహుమతులు, జ్ఞాపిక, 85 మంది కి పైగా ప్రత్యేక ప్రశంస, జ్ఞాపిక, ఇతరులకు పాల్గొన్నట్టు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ప్రముఖ బాలసాహితీవేత్త గరిపెల్లి అశోక్ కార్యక్రమ సమన్వయం చేశారు. పలువురు బాల సాహిత్య వేత్తలు పాల్గొన్నారు.


# రికార్డు స్థాయిలో గణాంకాలను నమోదు చేసిన భారతీయ జీవిత బీమా సంస్థలు




మాదాపూర్,మేజర్ న్యూస్ : లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ 2024 అక్టోబర్ నెలలో అప్డేట్ చేయబడిన ఇండస్ట్రీ వ్యాపార గణాంకా లను విడుదల చేసింది. ముఖ్యాంశాలను చూస్తే, భారతీయ జీవిత బీమా సంస్థలచే అండర్ రైట్ చేయబడిన కొత్త వ్యాపార ప్రీమియంలు (లు) ఈ నెలలో ఏటేటా ప్రాతిపదికన అక్టోబర్ 2024 నాటికి 13.16% బలమైన వృద్ధిని సాధించాయి. వైటీడీ గణాంకాలు గత సంవత్సరం ఇదే కాలంలో 18.56% వృద్ధిని నమోదు చేశాయి. కొత్త బిజినెస్ ప్రీమియంలు అక్టోబర్ 2023లో ₹26819.01 కోట్ల నుండి 2024 అక్టోబర్లో ₹30347.6 కోట్లకు పెరిగాయి. వైటీడీ కలెక్షన్లు ₹185195.81 కోట్ల నుండి ఈ సంవత్సరం ₹219561.64 కోట్లకు పెరిగాయి. వ్యక్తిగత వినియోగదారులు, కార్పొరేట్ క్లయింట్ల నుండి మెరుగైన బీమా రక్షణ కోసం అంతర్లీన డిమాండ్ ఉన్నప్పటికీ, , గత ఏడాది ఇదే కాలంలో విక్రయించిన 20,56,928 పాలసీలతో పోలిస్తే అక్టోబర్'24లో కొత్త పాలసీ జారీలు 41.6% తగ్గి 12,01,214కి పడిపోయాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ విడుదల చేసిన డేటా ప్రకారం, జీవిత బీమా పరిశ్రమ ఏటేటా ప్రాతిపదికన వ్యక్తిగత సింగిల్ ప్రీమి యంలు 8.60% పెరిగి అక్టోబరు 24 నాటికి ₹3397.07 కోట్లకు చేరుకోగా వైటీడీ వృద్ధి 14.16% వద్ద ఉంది. వ్యక్తిగత నాన్-సింగిల్ ప్రీమియంలు ₹7453.5 కోట్లుగా ఉన్నాయి. అక్టోబరు 2024లో 2.76% వృద్ధి చెందాయి. వైటీడీ కలెక్షన్స్ గత సంవత్స రం ఇదే కాలంతో పోలిస్తే 18.23% ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యమైన జీవిత బీమా ఉత్పాదనలను కొనుగోలు చేసేలా మొదటి సారి జీవిత బీమా కొనుగోలుదారులను ప్రోత్సహించడంపై జీవిత బీమా సంస్థలు ఎక్కువగా దృష్టి సారించడం ఈ బలమైన పనితీరుకు కారణమని చెప్పవచ్చు. ఇది అక్టోబరు 2024 వ్యక్తిగత ప్రీమియం వసూళ్లలో 4.52% వృద్ధికి, వైటీడీ ఆధారంగా 16.89 % వృద్ధికి దోహదపడింది. గ్రూప్ పాలసీ విభాగంలో, నెలవారీ వసూళ్లు ₹18258.37కోట్లతో సింగిల్ ప్రీమియంలు 15.81% పెరిగాయి.

# కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కూన శ్రీనివాస్ గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : కార్తీక మాసం... పైగా పౌర్ణమి ఆలయాలన్ని సరికొత్తశోభను సంతరించుకున్నాయి. భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శుక్రవారం పవిత్రమైన కార్తీక పౌర్ణమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నేత,కంటెస్టడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గాజులరామరం 125 డివిజన్ పరిధిలోని శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం కమిటీ శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కాగలరని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమర ఇంద్రసేన గుప్తా, కూన రవీందర్ గౌడ్, కమిటీ సభ్యులు ఆర్




బాలరాజు, పెంటా రెడ్డి, శ్రీరాములు, ఆర్ యాదగిరి, యాము సాగర్, నరసింహారెడ్డి, పెంటారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సంజీవరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, మోహన్ రెడ్డి, సురేష్, నాగిళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఆర్ ప్రతిభా పురస్కారాలు ప్రదానం




వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి 'జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మందికి పలువురు తమ తరపున జీవీఆర్ వేదికపై రే.2000 నగదు పురస్కారాలను ప్రదానం చేసారు. సుప్రియచక్రవర్తి, వేణుగోపాలరావు, అపర్ణప్రసాద్, రజితాచార్య, కడియాల మృదుల, లలితారాణి, రవిలకు ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. గుదిబండి వెంకటరెడ్డి, వీవీరాఘవరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వడ్లకొండ వెంకట్, సయ్యద్ జానీ భాషా , లంకాలక్ష్మీనారాయణ తదితరులు అతిథులుగా హాజరై పురస్కార గ్రహీతలను అభినందించారు. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# దీపపు వెలుగు మనిషి జీవితంలోని చీకటిని తొలగిస్తుంది

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కార్తిక పౌర్ణమిని అత్యంత ముఖ్యమైన, పవిత్రమైన రోజుల్లో ఒకటిగా భక్తులు భావిస్తారని, ఈ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దీపాలు వెలిగించడం ఎంత శుభప్రదం అని, దీపం పరబ్రహ్మ స్వరూపమని, పవిత్రమైన కార్తీక మాసంలో వెలిగించిన దీపకాంతులు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్తీక పౌర్ణమి సందర్భంగా డిప్యూటీ మేయర్, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ వారి కుటుంబ సభ్యులు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు..



కాప్రా,మేజర్ న్యూస్..తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు శుక్రవారం మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నేరాల అదుపునకు సిసి కెమెరాల పాత్ర కీలకం

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి లోని టీచర్స్ కాలనీ ఫేస్ -2 లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వనస్థలిపురం ఎసిపి కాశీరెడ్డి, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వనస్థలిపురం సిఐ శ్రీనివాస్, మీర్‌పేట్ సిఐ నాగరాజు పాల్గొని కాలనీలో సిసి కెమెరాలను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సిసి కెమెరాల ఏర్పాటుకు టీచర్స్ కాలనీ ఫేస్-2 కాలనీ వాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. నిఘా నేత్రాలతోనే నేరాల ను అదుపు చేయవచ్చని, మహిళలు, ప్రజల రక్షణ, దొంగతనాలు అరికట్టడానికి సిసి కెమెరాల పాత్ర కీలకమన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రతినిధులు వారి కాలనీల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శం కావాలన్నారు. కాలనీలో సిసి కెమెరాల ఏర్పాటుకు తన సొంత నిధుల నుంచి 50 వేల రూపాయలు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా కార్పోరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కొర్ర శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణారెడ్డి, కోశాధికారి మహిపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు నర్సింహ్మారెడ్డి, వైస్ ప్రసిడెంట్ పాండురంగారెడ్డి, రామారావు, రాంరెడ్డి, చైతన్యనగర్ కాలనీ అధ్యక్షులు జలందర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, టీచర్స్ కాలనీ ఫేస్-2 మాజీ అధ్యక్షులు నరసింహరెడ్డి, సంజీవ్‌యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెవైఎం సెక్రటరీ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి వైద్యం నగరంలో దొరుకుతుంది

## మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; స్మార్ట్ ఫోన్ల వినియోగం వల్ల చిన్న చిన్న పిల్లలు కూడా కళ్ళద్దాలు పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతు న్నదని ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండి పిల్లల కళ్ళు కాపాడుకోవాలని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మణికొండలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాన్ కేర్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రినిప్రారం భించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఫోన్లు ఇవ్వకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అప్పుడే వారు కళ్ళద్దాలకు దూరమవుతారని అన్నారు. మన దేశంలోని వివిధ నగరాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా పెద్ద ఎత్తున రోగులను ప్రతియేటా నగరంలోని ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకొని వెళ్తున్నారని ఈ సంఖ్య ప్రతి యేటా పెరుగుతున్నదని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నిపుణులతో పాటు అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం నగరంలోని పలు ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండటమే ఇందుకు గల కారణమని అన్నారు.

అనంతరం ప్రాన్ కేర్ ఐకేర్ వైద్యురాలు అంజనీ ప్రతాప్ మాట్లాడుతూ ప్రస్తుతం చిన్న పిల్లల కంటి సమస్యలు దూరవు చూవు కనిపించకపోవడం వంటి సమస్యలు తీవ్రమయ్యాయని ఇది ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ప్రతి ఒక్కరు వారి ఇళ్ళల్లో పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వడం వల్ల స్క్రీన్ టైమ్ పెరగడం వల్ల పిల్లల కళ్ళు దెబ్బతింటున్నాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు స్మార్ట్ ఫోన్లు ఇవ్వవొద్దని సూచించారు. తమ ఆస్పత్రిలో 20 రోజుల పాటు 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా స్రీనింగ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, డాక్టర్ జి. సుధాకర్ రెడ్డి, ప్రొఫెసర్ రాజలింగం, ప్రణవ్, సీఎం రావు తదితరులు పాల్గొన్నారు.

# బి.సి.కమిషన్ పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం



## పాల్గొన్న అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు,సంఘాలు, ప్రజలనుంచి అభ్యర్థనలను స్వీకరించేందుకు వీలుగా తెలంగాన బి.సి. కమీషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలోని సభ్యుల బృందం ఈనెల 23వ తేదిన హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాభిప్రాయ సేకరణ జరపనుందని జిల్లా అదనపు కలెక్టర రెవెన్యూ ముకుందరెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌తలో బి. సి. కమీషన్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బి.సి.ల అభ్యున్నతి,జీవన స్థితిగతులు,ప్ర యోజ నాలపై సూచనలు, అభ్యంతరాలు స్వీకరణ కార్యక్రమంలో కుల సంఘాలనుంచి దరఖాస్తులు స్వీకరణలో ఏక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఆర్డీవోలు, తహసిల్దార్లుకూడా తమ తమ పరిధిలో మంద స్తుగా ప్రెస్‌మీట్‌లు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,ఆర్డీవోలు కె. రామకృష్ణ, సాయిరామ్,జిల్లా బి.సి. సంక్షేమ అధికారి జి. ఆశన్న,జిల్లా మైనార్టీ అధికారి ఇలియాస్ అహ్మద్,జి.హెచ్.ఎం.సి. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు నిందితుల అరెస్ట్

## • రిమాండ్‌కు తరలింపు • కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాసరావు.



కూకట్ పల్లి మేజర్ న్యూస్; కూకట్ పల్లి పరిధిలో ఇటీవల అర్ధరాత్రి దారి దోపిడీలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులును కెపిహెచ్బి పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఇటీవల కొద్దిరోజులుగా దారిదోపడీలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాసరావు నిందితుల వివరాలను వెల్లడించారు. బీర్బల్ సింగ్, నరేష్, భాగ్యందర్ సింగ్, రవి అని నలుగురు దోపిడి దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధి కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నలుగురు దారి దోపిడి దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. కెపిహెచ్బి ప్రాంతంలో అర్ధరాత్రి వూట దారిదోపిడికి పాల్పడుతున్న గండి మైసమ్మ కు చెందిన నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులందరూ కుత్బుల్లాపూర్ మండలం గండి మైసమ్మ చౌరస్తా దగ్గరలో ఉన్న డబుల్ బెడ్ రూం లో నివాసం ఉంటూ దారి దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలిపారు. నింది తుల నుండి రెండు మొబైల్ ఫోన్స్ స్వాదీనం చేసుకు న్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు, కెపిహెచ్బి డిఐ, సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# నేడు మియాపూర్ గుర్నాథం చెరువు సుందరీకరణ పనులకు పీఏసీ చైర్మన్ గాంధీ శంకుస్థాపన



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరికరణ పనులకు నేడు మధ్యాహ్నం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేయనున్నారు. మల్లిగవాడ్ మల్లిగవాడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న గుర్నాథం చెరువును సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతాంమని ఎమ్మెల్యే అరికపాడి గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు.కాగా ఈ శంకుస్తాపన కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ నాయకులు,కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరు తప్పకుండా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కోరారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఉప్పల నరసింహ ఇకలేరు

## తెలంగాణ మాండలి కాలనీ విశ్వ వ్యాప్తం చేసిన జర్నలిస్ట్



హైదరాబాద్, మేజర్ న్యూస్: కథ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ వుప్పల నరసింహం అనారోగ్యంతో మృూఎతి చెందారు.ఆంధ్రప్రభ దినపత్రికలో సంపా దకులుగా పనిచేశారు. సబండవర్ణాల సారసత్వం,వాదం, మట్టి మనిషి కథలు, నిజం, మావోయిస్టుల రక్త చరిత్ర, అద్దంలో బౌద్ధం, హళ్ళికి హళ్ళి,రాగం, భావం, క్లేశవుడు, ఊసరవెల్లి, జంగల్ నామాపై జనం ప్రజా ప్రశ్న,ఈ ఆధునిక అద్వైతంపై ఓ చెవి పెడతారా అనేక వుస్తకాలను ప్రచురణ చేశారు.2019 తెలంగాణ సాహిత్య అకాడమీ మట్టి మనిషి కథ సంపుటికి ఉత్తమ వచన రచన వురస్కారం, 2017లో తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ కీర్తి వురస్కారం, 2020 సాహిత్య సమితి ధార్మిక సాహిత్య వురస్కారం అందుకున్నారు. అంతక్రియాల కార్యక్రమం హైద్రాబాద్ లోని గోల్నాకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో మా భూమీ నటులు బి.యన్ యాదగిరి, రచయిత ఆడెపు లక్ష్మిపతి,ప్రముఖ రచయిత రాపోలు సుదర్శన్ , సూర్య పత్రిక పొలిటికల్ కార్టునిస్ట్ నారు, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు జంపాల రమేష్ వివిధ సంఘాల నాయకులు, సాహితివేత్తలు, ప్రజా సంఘల వారు నివాళులర్పించారు.

# శివుని అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, మేజర్‌న్యూస్ : శివుని అనుగ్రహం ప్రజల అందరిపై ఉండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మల్లాపూర్‌లోని నందీశ్వ రాల యంలో అన్నదాన కార్య క్రమంలో ముఖ్యఅ తిధిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లా పూర్ డివిజన్ కార్పొ రేటర్ పన్నాల దేవేంద ర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే ప్రత్యే క పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, అన్నదాతలు వాస్పరి శ్రీనివాస్, కృష్ణవేణి, జోగు వీరేశ్, విజయలక్ష్మి, జోగు వెంకటేశ్, వర్ష, శ్రీ నందీశ్వరాలయ కమిటీ సభ్యులు శ్రీహరిగౌడ్, పి.జి సుదర్శన్, పి.ఆర్ నాగరాజు, వాసుదేవ్‌గౌడ్, శ్రీశైలం, రాజేశ్, రఘు, ప్రభాకర్‌రెడ్డి, పద్మారెడ్డి, సోమిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 9 మంత్రి పదవులు ఇవ్వాలి

**• అన్ని పార్టీలు అధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్నాయి • ఆదిపత్య వర్గాల చేతుల్లో ఉన్నన్ని రోజులు బిసిల బతుకులు మారవు • రాహుల్ గాంధీ హామీని స్వాగతిస్తున్నాము • బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ పార్టీకి బిసిలపైన చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో 9 మంత్రి పదువులు ఇవ్వాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్‌యాదవ్ అన్నారు. దేశంలో అన్ని పార్టీలన్ని అధిపత్య వర్గాల చేతుల్లోనే ఉన్నాయని, అధిపత్య వర్గాల చేతిలో ఉన్నన్ని రోజులు బిసిల బతుకులు మారుతాయి అనుకోవడం బిసిలు భ్రమలో బతకాల్పిందేనని, అధిపత్యవర్గాలకు ప్రత్యమ్నాయంగా బిసి కులాల నాయకులు ఏకం కావాలన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో కీలకమైన శాఖలన్ని అగ్రవర్ణాల వారికి కెటాయించారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు కనీసం మండల్ కమీషన్ రిపోర్టును అమలు చేయలేదని ఇపుడు బిసి కులాల మీద ప్రేమ వలక బోస్తుందని ఎద్దేవా చేశారు. ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణను దేశంలో ఒక రోల మోడల్ గా సామాజిక న్యాం జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని సామాజిక కులాలకు న్యాయంచేస్తారని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని అజయ్ కుమార్ యాదవ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో బిసిలకు 9 మంత్రి పదవులు కెటాయించేలా రాహుల్ గాంధీ ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. రాహుల్‌గాంధీ సామాజిక న్యాయం తెలంగాణ నుంచే ప్రారంభించాలని ఆయన పేర్కొన్నారు.

# గుండె మార్పిడి పేషెంట్‌కు ఎరోటిక్ వాల్వ్ రీప్లేస్మెంట్

## గుండె శస్త్రచికిత్స విజయవంతం

## రోగి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : బీహార్కు చెందిన 59 సంవత్సరాల వయస్సు గల, ఓం ప్రకాశ్ ప్రసాద్ తీవ్రమైన గుండె వైఫల్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. ఆయనకు లో ఫ్లో, లో గ్రాడియెంట్ ఎరోటిక్ స్టెనోసిస్ అనే అరుదైన గుండె సమస్య నిర్ధారించబడింది. అందరికి హార్ట్ పంపింగ్ కెపాసిటీ వచ్చి 65% ఉండాలి, కానీ ఈ యొక్క పేషెంట్ కు కేవలం 19% ఉన్నది. 20 లోపు ఉంటె కచ్చితంగా గుండె మార్పిడి చేయాలి కానీ అతనికి ఎరోటిక్ వాల్వ్ మార్పిడి శస్త్రచికిత్స చేసి ప్రాణాలను కాపాడారు, ఇది అత్యధిక ప్రమాదకరమైన శస్త్రచికిత్స కావడంతో వివిధ ఆసుపత్రులు చికిత్స ను నిరాకరించాయి. చివరిగా బేగంపేట మెడికవర్ హాస్పిటల్స్ లోని సీటీవీఎస్ డాక్టర్ సుధీర్ ని సంప్రదించడం జరిగింది. వివిధ పరీక్షల తరువాత, గుండె సమస్య చాలా క్లిష్టంగా ఉన్నదీ అది కూడా కేవలం 10 శాతం మాత్రమే బ్రతకటానికి వీలుంటుంది. అటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సను అత్యంత ఖచ్చితత్వంతో నిర్వహించి పేషెంట్ ప్రాణాలను కాపాడటం జరిగింది. 2024 అక్టోబర్ 23న ఎరోటిక్ వాల్వ్ రీప్లేస్మెంట్ (వాల్వ్ మార్చుడ) శస్త్రచికిత్స నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో గుండె సాగిపోవడం, వాల్వ్ పూర్తిగా దెబ్బతినడం, మయోకార్డియం (గుండె కండరాలు) తక్కువగా పనిచేయడం వంటి పరిస్థితులు కనబడినప్పటికీ, అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స పూర్తి చేశారు. పోస్ట్ ఆపరేటివ్ సమయంలో 48 గంటలపాటు వెంటిలేటర్ సపోర్ట్ క్రమంగా ఐనోట్రోపిక్ సపోర్ట్ (అనేది గుండె మరింత ప్రభావవంతంగా రక్తాన్ని పంప్ చేయడంలో సహాయపడే మందులను ఉపయోగించే చికిత్స) మద్దతు అందించారు. 72 గంటల తర్వాత గుండె పనితీరు మెరుగుపడడంతో మెడిసిన్ మద్దతును స్థిరంగా తగ్గించారు. 7 రోజులు ఐసీయూలో చికిత్స పొందిన తరువాత క్రమంగా అయన ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత పదో రోజు రోగిని డిశ్చార్జ్ చేశారు. ఇలాంటి క్లిష్ట కేసుల్లో, గుండె వైఫల్యాన్ని ముందుగా గుర్తించడం, శస్త్రచికిత్సను సమర్థవంతంగా చేయడం చాలా ముఖ్యం అన్నారు. అనంతరం పేషెంట్ ఓం ప్రకాశ్ ప్రసాద్ మాట్లాడుతూ, మేము చాలా హాస్పిటల్స్ తిరిగాము అందరూ కూడా ఇది కష్టతరమైనది చేయలేము అని పంపించారు. చివరికి మెడికవర్ హాస్పటిల్స్ డాక్టర్ సుధీర్ మాకు చికిత్స అందించి నాకు పునర్జన్మ అందించారు అని కొనియాడారు. డాక్టర్ సాకేత్ మాట్లాడుతూ, అన్ని విభాగాలు అనేస్తేషియా, ఆపరేషన్ తర్వాత కార్డియాక్ ఐసీయూ శ్రద్ధ, ఫిజియోథెరపీ, పోషకాహార విభాగం అన్ని పేషెంట్ త్వరగా రికవరీ అవ్వడంలో ప్రత్యేక పాత్రను పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ సిటివిసి సర్జన్, డాక్టర్ సాకేత్ కార్డియాలజిస్ట్, డాక్టర్ మానస – అనస్థీషియాల జిస్ట్, సెంటర్ హెడ్ డాక్టర్ రాజ్ కుమార్, అభిలాష్ మెడికల్ సూపెరింటెంట్ పాల్గొన్నారు. సెంటర్ హెడ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ, అత్యాధునిక సదుపాయాలు, పరికరాలు అనుభవజ్ఞులైన డాక్టర్స్ బృఎందం వల్లనే ఇటువంటివి సాధ్యపడుతాయన్నారు. అనంతరం డాక్టర్స్ ని అభినందించారు.

# ఘనంగా రెసోనెన్స్ కళాశాల రెసోఫెస్ట్

### – వెయిట్‌లిఫ్టర్ కరణం మల్లీశ్వరి, సినీ నటుడు మురళీ శర్మ హాజరు

### – ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు




హైదరాబాద్, నవంబర్ 2024: రెసోనెన్స్ కళాశాల వార్షిక ఉత్సవం 'రెసోఫెస్ట్' గచ్చిబౌలి స్టేడియంలో రెండో రోజూ కొనసాగింది. రెండో రోజు ఉత్సవంలో వెయిట్‌లిఫ్టర్కరణం మల్లీశ్వరి, సినీ నటులు మురళీ శర్మ, సత్యదేవ్, రాహుల్ రామకృాఎష్ణ; కాంత రావు, , . ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ();హాజరయ్యారు. ఈ సందర్భంగా సోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ రెసోనెన్స్ హైదరాబాద్ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్‌తో పాటు వివిధ ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షల శిక్షణలో అత్యుత్తమ సంస్థ అన్నారు. ఈ రెసోఫెస్ట్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక్ అవకాశమన్నారు. రోజువారీ చదువుల నుంచి అవసరమైన విశ్రాంతిని అందిస్తుందన్నారు. విద్యార్థులు అత్యంత కీలకమైన పరీక్షకు సిద్ధమవుతున్నప్పుడు మరింత ఉత్సాహంతో ముందడుగు వేసేందుకు ఒక అవకాశమని తెలిపారు. అత్యుత్తమ అకడమిక్ పని తీరును కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు కూడా ఇదొక అవకాశమని పేర్కొన్నారు. అన్ని బ్రాంచ్‌లలో పోటీలు నిర్వహించామన్నారు. విజేతలందరితో గ్రాండ్ ఫినాలేను ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రం జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్డ్, ఇతర ఇంజినీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉంది. వివిధ క్యాంపస్‌ల నుంచి రెసోనెన్స్ విద్యార్థులు ఐదు వేల మంది హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షలకు ముందు అకడమిక్ షెడ్యూల్ నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఈ రంగుల సాంస్కృాఎతిక మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆట పాటలతో ప్రేక్షకులను ఉర్రుతలూగించారు. సాంస్కృాఎతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు.

ఈ రెసోఫెస్ట్ మొదటి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు సాగింది. రెసోనెన్స్ విద్యార్థుల సాంస్కృాఎతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ, వైద్య కళాశాలల టాపర్‌లకు రెసోఫెస్ట్‌లో భాగంగా నిర్వహించిన సాంస్కృాఎతిక, క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందజేశారు. మొదటి రోజు కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, బొల్లంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు బొల్లా శ్రీకాంత్, కిమ్స్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు భాస్కర్ రావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, నటుడు శ్రీ విష్ణు తదితరులు పాల్గొన్నారు. **రెసోనెన్స్ గురించి:** రెసోనెన్స్ గత 23 సంవత్సరాల నుంచి విద్యా రంగంలో విజయవంతమైన, జనాదరణ పొందిన బ్రాండ్. రెసోనెన్స్ రాజస్థాన్‌లో కోటలో 11, ఏప్రిల్ 2001లో స్థాపించబడింది. ఇది భారతదేశంలోని 76 నగరాల్లో ఉంది. ప్రారంభంలో ఐఐటీ – జేఈఈ నీట్ ఇతర పోటీ పరీక్షల కోసం పది లక్షలకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చింది. 2018 నుంచి ఎంఆర్ ఆర్కే వర్మ సర్ రెసోనెన్స్ వ్యవస్థాపకులు పూర్ణచంద్రరావు నర్రాతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల్లో రెసోనెన్స్ విద్యా సంస్థలను స్థాపించారు. తక్కువ వ్యవధిలో రెసోనెన్స్ రెండు తెలుగు రాష్ట్రాలకు ఒక ముఖ్యమైన విద్యా సంస్థగా అవతరించడంలో అద్భుతమైన విజయాన్ని, విస్తృాఎత ప్రజాదరణను పొందింది. రెసోనెన్స్ ప్రస్తుతం హైదరాబాద్, వరంగల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను నడుపుతుంది. పది వేలకు పైగా విద్యార్థులు 40 క్యాంపస్‌లలో బహుళ కోర్సులను అభ్యసిస్తున్నారు. హైదరాబాద్‌లో 30 క్యాంపస్‌లు కలవు. ఐఐటీ – జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలలో విజయం కోసం రెసోనెన్స్ గమ్యస్థానంగా మారింది.




# యువతి అదృశ్యం

హయత్ నగర్, మేజర్ న్యూస్: కాలేజీకి వెళ్లిన యువతి అదృాఎశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ సూర్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పరిధిలోని న్యూ అజయ్ నగర్ కాలనీకి చెందిన బైండ్ల యాదమ్మ కూతురు నందిని హయత్ నగర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ ఫాస్ట్ ఇయర్ చదువుతుంది. రోజులాగానే ఈ నెల 13 న కూడా కాలేజ్ కి వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. దీంతో చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. తల్లి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. కాగా, కళ్యాణ్ అనే వ్యక్తి పై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో తెలిపారని పోలీసులు పేర్కొన్నారు.

# వ్యక్తి అదృశ్యం




హయత్ నగర్, మేజర్ న్యూస్: కుటుంబ తగాథలతో ఓ వ్యక్తి అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ బ్లడ్ బ్యాంక్ కాలనీ చెందిన కొమ్ము నరేష్ కి 2011లో దీప్తితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు. వీరి వైవాహిక జీవితంలో అప్పుడప్పుడు చిన్నచిన్న గొడవలు అవుతూ ఉండేవి, గొడవలు అయినప్పుడు నరేష్ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రెండు, మూడు రోజులకు తిరిగి వచ్చేవాడు. ఈ నెల 7వ తేదీన వారిద్దరి మధ్య చిన్న గొడవ కాగా, కొమ్ము దీప్తి తన ఇద్దరు పిల్లల్ని తీసుకొని అమ్మగారింటికి వెళ్లింది. ఆ తర్వాత రోజు నుండి కొమ్ము నరేష్ ఇంట్లో కనబడటం లేదు. బంధువులు, చుట్టుపక్కల, స్నేహితుల దగ్గర వెతకగా ఆచుకీలేదు. భార్య దీప్తి ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యుత్ మరమ్మతులు, చెట్లకొమ్మలు తొలగింపు కారణంగా ఈ నెల 16 వ తేదీన మౌలాలి విద్యుత్ సబ్ స్టేషన్ 33/11 కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని ఏఈ ఏ.వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ మౌలాలి వెంకటేశ్వర నగర్, హెచ్ బీ కాలనీ ఫేస్ 2, ఎల్ ఐజీ , ఎంఐజీ, ఇడబ్ల్యూఎస్ , ఇందిరా నగర్ , లక్ష్మీనగర్ , జేబీ గార్డెన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ అసౌకర్యాన్ని గుర్తించి వినియోగదారులు తమకు సహకరించాలని ఏఇ వెంకట్ రెడ్డి కోరారు

## గుడిలో ప్రశాంతత.. బడిలో విజ్ఞానం




కొత్తూర్, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): శిధిలావస్థకు చేరిన షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి పూర్వవిద్యార్థులు తోడ్పాటునందించాలని గతంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పిలుపుకు స్పందించిన కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి తాజా మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ తనవంతు తోడ్పాటుగా 5లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం విరాళం చెక్కును అంబటి ప్రభాకర్ ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి కన్నా బడి మేలని పెద్దలు ఎందరో అన్నారని,. గుడి ప్రశాంతతను ఇస్తే బడి మాత్రం విజ్ఞానాన్ని పంచుతుందని తెలిపారు. విజ్ఞానంతో ఎక్కడికైనా చేరుకోవచ్చని, షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి సుమారు 10కోట్ల రూపాయల వ్యయంతో ఎలాంటి ప్రభుత్వ సహాయం లేకుండ పూర్తిగా విరాళాలతో చేపట్టాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునివ్వడంతో తనవంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తన పిలుపుకు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల పునఃనిర్మాణానికి 5లక్షల రూపాయల విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట తాజా మాజీ జడ్‌పిటిసి తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్లమోని యాదయ్య, హగ్గనూరి విశ్వం, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ క్రియాశీలక సభ్యత్వాలను వేగవంతంగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్





మల్కాజిగిరి,మేజర్ న్యూస్ : బీజేపీ క్రియాశీలక సభ్యత్వాలను ప్రతి ఒక్కరూ వేగవంతంగా పూర్తి చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సూచించారు. బిజెపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శుక్రవారం సభ్యత్వ నమోదు విషయమై డివిజన్ బిజెపి అధ్యక్షులు అనిపెద్ది సాయిబాబు అధ్యక్షతన బూత్ అధ్యక్షులతో మౌలాలి డివిజన్ వర్క్ షాప్ నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్ బిజెపి సీనియర్ నాయకు లు నరసింహగౌడ్ హాజరైనారు. డివిజన్ లో క్రియాశీలక సభ్యత్వం 25 మందికి పైగా చేయటం మిగిలిన వారు కూడా క్రియాశీలక సభ్యత్వానికి దగ్గరలో ఉండటం అభినందనీయమని అన్నారు. మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు మాట్లాడుతూ..ఈనెల 24వ తారీఖు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేసి, జిల్లా కమిటీకి వివరాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 25వ తారీకు లోపు బూత్ కమిటీలు పూర్తి చేయడం జరుగుతుందని తెలియ జేశారు. మౌలాలి డివిజన్లో అత్యధిక సభ్యత్వ నమోదు పూర్తి చేసిన కార్యకర్తలందరి కీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సమావేశంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భాను ప్రకాష్, మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్కే శ్రీనివాస్, మల్కాజిగిరి బిజెపి పార్లమెంట్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, మల్కాజ్గిరి బిజెపి సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, వూలపల్లి జగదీష్ యాదవ్, ఒగ్గు మురళీ కృూఎష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, యాదగిరి, కిరణ్ యాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఫణిందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి శివ గౌడ్, బూత్ అధ్యక్షులు సత్యవతి, మోహన్ రావు, రామకృూఎష్ణ, గాంధీనగర్ గణేష్, అనిల్, అఖిల్, బీజేవైఎం నాయకులు వంశీధర్ రెడ్డి, రమణ, జాంగిర్, మహేష్, ప్రసాద్, సాయిబాబు, రెహనా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ నేత మహమ్మద్ ఖాజా జన్మదిన వేడుకలు

## – కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పలు నేతల శుభాకాంక్షలు



బాలానగర్ మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాజా జన్మదినం సందర్భంగా స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఖాజాను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శిబిరంలో దాదాపు 200 వందల మందికి వివిధ సమస్యలకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హాస్పిటల్ మేనేజర్ డాక్టర్ రవి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ విశాల్, ఆర్థోపెడిక్ డాక్టర్ నేహా, డెంటల్ డాక్టర్ నేహా తో పాటు నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, పంజా రామ్ చందర్ ముదిరాజ్, దేవులపల్లి కృూఎష్ణమూర్తి, రంగంపేట్ శ్రీనివాస్, బాజని నాగేందర్ గౌడ్, బండి సురేందర్ యాదవ్, టీవీ నాగేశ్వరరావు, రమణ, రామ్ గోపాల్, బాలకృూఎష్ణ చారి, రవి, మురళి, రిషి యాదవ్, కోరపాటి సూర్య ప్రకాష్, డిట్టకవి గౌతం తదితరులు ఖాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేతాజీ నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ లో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పర్యటించారు. ఈ సందర్భంగా తమ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులు,సిసి రోడ్ల నిర్మాణం వంటి పనులు పెండింగ్ లో ఉన్నాయని కాలనీ వాసులు కార్పొరేటర్ దృూఎష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కార్పొరేటర్ త్వరలో డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేసి అ తర్వాత సిసి రోడ్లు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటానని అమె కాలనీ వాసులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు మహేష్,ఐలేందర్,సభ్యులు గణేష్ గౌడ్,అశోక్, శ్రీనివాస్, రాజు, సువర్ణ, పద్మావతి, అలేఖ్య, సత్తమ్మ, సంధ్య,కాంగ్రేస్ నాయకులు ప్రభుగౌడ్,గోపాల్ యాదవ్,వెంకట్ రెడ్డి,పాండు ముదిరాజ్,వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి...



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృూఎతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీనగర్ కాలనీలోని ఉడిపి హోటల్ పక్కన రోడ్డు డివైడర్ పై ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని 100కు డయల్ రావడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా ఆ వ్యక్తి అప్పటికే మృూఎతి చెంది ఉన్నాడని గుర్తించారు. కాగా ఆ వ్యక్తి ఆనవాళ్ళ కోసం పరిశీలించగా అతని జేబులో దొరికిన ఆధార్ కార్డు లోని వివరాల ప్రకారం సదరు వ్యక్తి ఖైరతాబాద్ దేవరకొండ బస్తికి చెందిన బెల్లాల రంగప్ప (72) గా పోలీసులు గుర్తించారు. దీంతో అతని ఆచూకీ కి వెళ్లి పరిశీలించగా అతనికి సంబంధించిన వారు ఎవరూ లేరని మృూఎతునికి సంబంధించిన వారెవరైనా ఉంటే తమను సంప్రదించాలని దర్యాప్తు అధికారి ఎస్సై వెంకట కిషన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెట్రో కార్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టుదలకు ప్రతిఫలం...!

- చెరుకుపల్లి యువకుడికి గ్రూపు-4 ఉద్యోగం
- అభినందనలు తెలిపిన గ్రామస్తులు.. తదితరులు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 15): పేదరిక జీవనం.. తల్లిదండ్రులు వ్యవసాయ జీవినం... అయినా మొక్కవోని పట్టుదలతో చదివి గ్రూప్-4 విజేతగా నిలిచి శభాష్ అనిపించుకున్నాడు. నల్లగొండ జిల్లా గుండ్లపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన నారిమళ్ల ప్రేమ్ సాగర్ 2016లో బీటెక్ జెన్‌టియులో పూర్తి చేశాడు.అప్పటి నుండి ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా చదువు ను కొనసాగిస్తూ.. కాలీ సమయాల్లో చిన్న చిన్న పనులు చేసుకుంటూ 2022లో ఎస్‌పిడిసిఎల్ ఏఈ పరిక్షలో అత్యంత ప్రతిభ చూపెట్టాడు. అందులో ఒక్క మార్క్ తేడాతో ఉద్యోగం చేజారింది. అదేపట్టుదలతో గ్రూప్-4లో మెరుగైన మార్కులు సాధించి జూనియర్ అసిస్టెంట్‌కు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా ఇతని తల్లిదండ్రులు నారిమళ్ల ఇద్దయ్య, పార్వతమ్మ గారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులు, స్నేహితులు, పలువురు అతనికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా రాధేయ్ గ్రూప్ ఫౌండర్స్ డే..





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; రియల్ ఎస్టేట్లో సంచలనాలు సృూఎష్టిస్తున్న రాధేయ్ గ్రూప్ సంస్థ శుక్ర వారం సికింద్రాబాద్ లో ఫౌండర్స్ డే ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సంస్థ ఎండి మేనేజింగ్ డైరెక్టర్ రాదే దగ్గుమల్ల మాట్లాడుతూ కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా,రియల్ ఎస్టేట్ రంగం కుదేలవుతున్న సమయంలో కూడా తమ సంస్థ పై కస్టమర్లకు ఉన్న నమ్మకమే తమను మార్కెట్లో అగ్రస్థానంలో నిలిచేలా చేసిందన్నారు.రియల్ ఎస్టేట్ రంగంలో వినూత్న విధానాలను అనుసరిస్తూ నాణ్యమైన ప్రాజెక్టులను అందించడమే తమ సంస్థ ప్రధానలక్ష్యమన్నారు.ఈ విజయం కేవలం వ్యూహాత్మక నిర్ణయాల ఫలితం మాత్రమే కాదని,విజయం లో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషిస్తూ సమిష్టి కృూఎషితోనే సాధ్యమైందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులతో ముందుకు సాగుతామన్నారు. అనంతరం సేల్స్ రంగంలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులను ప్రధానం చేశారు.

# దౌలాపూర్ రక్త మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

- ఆలయంలో యువకులు సెల్ఫీలతో పైలెట్ సందడి



యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 15): మండలం పరిధిలోని దౌలాపూర్ గ్రామంలో శ్రీరక్త మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ముగింపు కార్యక్రమంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పైలెట్ రాకతో యువకులు సెల్ఫీలతో సందడి చేశారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న పైలెట్ రోహిత్ రెడ్డిని ఆలయ నిర్వాహకులు పెద్దలు వెంకటయ్య, శ్రీనివాస్ యాదవ్, వడ్డే రాములు, నర్సిములు, అంజిలప్ప తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి.తాండూరు,బషీరాబాద్ మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి,శివా, ఆర్వింద్ రెడ్డి, శేఖర్ రెడ్డి, రఘు, పాండురంగ రెడ్డి, రాములు, లాలు యూత్ అధ్యక్షులు విక్రాంత్ తదితరుల పాల్గొన్నారు.



# లీఫ్ కార్వింగ్ ఆర్ట్‌లో వరల్డ్ రికార్డులను సాధించిన 'మేకల అనురాధదాస్!'







ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః నిద్రపోనివ్వని కళారాధన ఉంటే ఆ కళ తప్పకా రాణిస్తుందనడానికి ప్రభుత్వ ఉపాధ్యాయిని , ఆర్టిస్టు డా.మేకల అనురాధాదాస్(సంగారెడ్డి జిల్లా సదాశివ పేట ) ఉదాహరణగా చెప్పవచ్చు.ఆమె తల్లి ఎం.కౌసల కూడా చిత్రకారిణి. ఆమె స్ఫూర్తిగా బాల్యంనుండే చిత్రకళ పట్ల ఉన్న మక్కువ బీజమై అది నేడు ఎన్నో రికార్డులను అందించే ప్రతిభగా రాణించింది. ఈమె స్పెషల్ 'లీఫ్ ఆర్టిస్టు'. తాళపత్రాలపై నాడు మన మునులు వేదాలు,పురాణాలు రాస్తే ఈ అనురాధ టీచర్ పత్రాలపై మహనీయుల బొమ్మలు, థీమ్ ఓరియంటెడ్ చిత్రాలు వేస్తూ అబ్బురపరుస్తుంది.కొండాలక్ష్మణ్ బాపూజీ, చిరంజీవి,ప్రధాని మోడి,,హనుమంతుడు,శివుడు ,శ్రీరాముడు,బోనం, లాల్‌బహదుర్ శాస్త్రి, అంబేద్కర్ తదితర చిత్రాలను రావిఆకుపై (అశ్వథ)అలవోకగా చిత్రించారు అనురాధాదాస్!కాన్వాస్‌పై అద్భుత చిత్రాలను కూడా వేస్తున్నారు.ఉండేది ముషీరాబాద్‌లోనే. ఉద్యోగం సంగారెడ్డి జిల్లాలోమేకల .అనురాధదాస్ ఎమ్మెస్సీ బీఈడీ విద్యార్హత. సదాశివపేటలో పాఠశాల విద్య నడిచింది. ఇంటర్, డిగ్రీ నుండే తన చిత్రకళకు రాణింపు, కీర్తి రావడం మొదలైంది.టెన్నీస్, టెన్నీకాయిట్‌లో కూడా అనురాధ రాణించారు.సంగారెడ్డిలో బీఈడీ పూర్తిచేసి డీఎస్సీలో సెలక్టయి వంగ్డల్ గ్రామం(4)లో,మునిపల్లి గ్రామంలో(9).పెద్దగోపులారం ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగం చేస్తున్నారు. మండలస్థాయి , జిల్లా స్థాయి (2019)ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్నారు. లీఫ్ కార్వింగ్‌లో 45 వరల్డ్ రికార్డులు, 100సంఖ్యలో అవార్డులు అందుకున్నారు అనురాధ.సంగారెడ్డిలో ఆర్ట్ ఎగ్జిబిషన్ కూడా నిర్వహించారు. నగరంలోకూడా నిర్వహించేందుకు ప్రయిత్నిస్తున్నారు అనురాధాదాస్.మార్వెలెస్ బుక్ ఆఫ్ రికార్డ్సు,ఇండియా రికార్డుదార్ల బుక్ ఆఫ్‌రికార్డ్సు,భారత్ ఔరత్‌సన్మాన్






తదితర ఎన్నో రికార్డులను అనురాధాదాస్ సాధించారు.తనకు వీ లున్నప్పుడల్లా ఈ ఆర్ట్‌ను విద్యార్థులకు నేర్పిస్తున్నారు ఈ టీచర్. సమా జసేవాకార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరి యల్స్ అందిస్తూ సేవలోనూ తగ్గేదేలే..అంటూ ముందుకు వె ళ్తున్నారు ఈ టీచర్. ఈ అరుదైన లీఫ్ కార్వింగ్ ఆర్ట్, కాన్వాస్‌పై ఆర్ట్..అనురాధాదాస్‌కు మరిన్నికీర్తికిరాటాలు అందివ్వాలని కోరుకుందాం!!

# సాహిత్యంలో 'కొత్త' గాలి..అంబటి కుండలు!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ఃకొత్తపల్లి విశ్వనాథ్ ఓ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. పాలమూరు జిల్లా కొడంగల్ తాలూకా పెద్దనందిగామ వాస్తవ్యులు. తాత ఈశ్వరప్ప గ్రామపంచాయితి సర్పంచ్‌గా పనిచేసారు. తండ్రి బస్వరాజు రైతు. తల్లి బస్వలీల విద్యావంతురాలు కావడంతో ఆమె రచయికు స్ఫూర్తిగా నిలిచారు. డ్రాయింగ్, రచన వ్యాసాంగంపై విశ్వనాథ్‌కు మొదట్నుంచి అభిరుచి. పెరిగిన కుటుంబవ్యవస్థ, సామాజిక అసమానతలు,కులవ్యవస్థలపై తనదైన భావాలను రచయిత ఏర్పర్చుకున్నారు. రొటీన్‌గా వుండే కథలో రచయిత భావోద్వేగాల మెరుపులు కన్పిస్తాయి. నవలా సాహిత్యంలోకి 'కొత్త'గాలి వీచింది.అదే కొత్తపల్లి విశ్వనాథ్ తొలి రచన 'అంబటి కుండలు'అమ్మాయిలే నయం అని ఈ నవల నిరూపిస్తుంది. కొడుకంటే అతిప్రేమ చూపే తండ్రికి కొడుకే అభివృద్ధికి అడ్డుగా ఉండి కూతుర్లే తండ్రికీర్తిని పెంచడం మూల కథగా చెప్పవచ్చు. ఇది మొదటి చిన్న కథగా ఓ సినిమా స్క్రిప్ట్ వర్క్‌షాప్‌లో ఉదయించింది. ఇదే నవలగా రూపొందింది.నవలారచనలో ఇది 'కొత్త'పల్లి విశ్వనాథ్ తొలిఅడుగు. కానీ మంచి సాహిత్యసృజనకారుడవుతాడనే భరోసా ఈ రచనలో మనకు కన్పిస్తుంది.'!శ్రీ'మహాలక్ష్మి కరుణించి ఓ తండ్రి 4 కూతుర్లు గొప్పగా ఎదుగుతారు ఈ నవలాకథలో.చె డుస్నేహాల వల్ల తండ్రి రాజప్ప కుమారుడు బుచ్చిలింగం అతిగారాబంతో చెడు త్రోవ పడ్డాడు. పట్టించుకోని, తండి నిర్లక్ష్యానికి గురైన ఆడపల్లిలే తండ్రిగా చివరదశలో అండగా నిలుస్తారు. రచయిత మనముందుకూర్చుని కథ చెబుతున్నట్లుగా కథనం ఉంటుంది. సూటిగా మన మనసుకు ఈ రచన తాకుంది.నేటి సమాజానిక దర్పణంగా ఉంది ఈ నవల అంబటి కుండలు. ఈ కథలో జీవితం ఉంది. సగటు మహిళ అస్తిత్వ పోరాటం ఉంది.సంప్రదాయ కుటుంబ విలువలకు ఈ రచయిత మర్యాద ఇవ్వడం ఆహ్వానింపదగిని అంశం.స్త్రీల పట్ల జరుగుతున్న దారుణాలను ధైర్యంగా ఎదుర్కొంటూ మహిళ సబలగా ఎదిగే తీరు ఈ కథలో ఉంటుంది. సమాజహితం కోరే అంబటి కుండలు నవలను ఆహ్వానిద్దాం, ఆదరిద్దాం!

## కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్ పల్లి మేజర్ న్యూస్; కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని శివాలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శుక్రవారం శ్రీ హరి హర దేవస్థాన చైర్మన్ నాగిరెడ్డి ఆహ్వానం మేరకు కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో అభిషేకం ప్రత్యేక పూజలలో పాల్గొని కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ప్రజాలంధరికి కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ , కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ,పాదం సూర్య,గడ్డం వీర , వులగం సుబ్బు మరియు కమిటీ సభ్యులు మూర్తి, వర్రె నాగరాజు, అశోక్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.





కాప్రా,మేజర్ న్యూస్..కాప్రా డివిజన్ తిరుమల శివపురి కాలనీలో శుక్రవారం స్థానిక కార్పోరేటర్ స్వర్ణరాజ్ శివమణి పర్యటించారు. ఈ సందర్భంగా తమ కాలనీలో రోడ్లు,డ్రైనేజీ,పార్క్,లైబ్రరీ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్పోరేటర్ స్వర్ణరాజ్ కు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కార్పోరేటర్ సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గిల్ బర్ట్,కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి,పవన్,కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గోన్నారు.

# ఎన్యుమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 15)ః మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీమ మరియు కుల సర్వే ఎన్యురేషన్ ప్రక్రియ సంబంధిత సూపర్‌వైజర్‌లతో అందరితోనూ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వే ను వేగవంతం చేసి పూర్తి చేయాలని కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పమాలధారణ భక్తుల అభిషేకాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 15): ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ దేవాలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని అయ్యప్ప మాలధారణ భక్తులకు మాలధారణ గురుస్వామి పోలోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు మాలధారణ భక్తులు, గురుస్వాములు అయ్యప్పస్వామికి అభిషేకాల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలధారణ గురు స్వాములు, భక్తులు కృష్ణ, అశోక్, నర్సింహ్మ, శ్రీనివాస్‌రెడ్డి, గిరిబాబు, గోపి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో సినినటుడు సుబ్బరాజు వివరాలు సేకరణ



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 15)ః తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఎన్యురేషన్‌ప్రక్రియలో భాగంగా సిని నటుడు సుబ్బరాజును మణికొండ మున్సిపల్ అధికారులు సర్వే నిర్వహించి వివరాలు తెలుసుకున్నారు.

## మాదిగలది ధర్మ పోరాటం, మాలలది అధర్మ పోరాటం

రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాకుండా మోసం చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ పతనం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేష్, ఎం ఎస్ పి రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి మరియు అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం బుద్వేల్ లోని అరుంధతి కమ్యూనిటీ హల్ లో పెంటనోళ్ళ నరసింహా మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ, ఇంజం వెంకటస్వామి మాదిగలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వగానే దేశంలో మొట్ట మొదట స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో పూర్తిగా విఫలమయ్యాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11062 టిచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడని అన్నారు. రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి కావాలనే ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తున్నారని అన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు పునాదిగా నిలబడిన మాదిగలను దూరం చేసుకుంటే రేవంత్ రెడ్డి రాజకీయంగా పతనం కాక తప్పదని అన్నారు.